7682

ఆంధ్రసర్వస్వము

సచిత్రమాసపత్రిక

సంపాదకుడు

పిడిపి వేంకటశాస్త్రి

AN ILLUSTRATED MONTHLY
TELUGU MAGAZINE PUBLISHED

To Depict Andhra Genius

మహావాక్యము



[illegible]

—[illegible]

రాజమహేంద్రవరము

సంపుటము ౧ — సంచిక ౯

నిరర్థక జన్మ

[శ్రీ శేషాద్రిరమణ కవులు]

లలితపల్లవ సమలంకృతంబైన
పరిణతోన్నత వనస్పతులను గాంచి
భూరి దూర్వాంకుర భూషితంబైన
కమనీయమగు రత్నగర్భను గాంచి
తరుణ లతాంత నితాంతంబులైన
సుందర వల్లికా స్తోమంబు గాంచి
సరళ ప్రసన్నాంశుసంగతంబైన
బాల భాస్కరుని బింబంబును గాంచి
పరవశంబును జెంది ప్రణయినిన్ మఱచి
యేకాంత వనశాఖనెక్కి గొంతెత్తి
ఋతురాజ మహిమ కీర్తింపఁగాఁ దొడఁగి
కోకిలపోతంబు కూయఁగా సాగె.

సృష్టి చిత్రముల వీక్షించి పులుంగు
భావవిస్ఫూర్తిమై పాడుచునుండ
ఆలింప బోనైతి నమృతగానంబు
వీక్షింపలేనైతి విశ్వవైభవము
సృష్టిచిత్రముల దర్శించి మోదించి
కోకిలగీతంబు గూర్చుచునుండ
భువనసౌందర్యంబుఁ బొగడలేనంటె
ఎంతనిరర్థకం బీనాదుజన్మ.



శ్రీకృష్ణదేవరాయల మతము

[కుందూరి ఈశ్వరదత్తుగారు బి. ఏ.]

(1509—1530)

ఆంధ్రభోజుఁడని ప్రఖ్యాతిఁగాంచిన యీ విద్వత్ప్రభువు వీరవైష్ణవుఁడు. కాని తక్కిన విజయనగరరాజుల వలెనె పరమతసహనము కలవాఁడు. శ్రీకృష్ణరాయలకు శ్రీవేంకటేశ్వరస్వామి యిష్టదైవము. అవిషయమై తానే తనచే రచింపఁబడిన ఆముక్తమాల్యదలోఁ జెప్పికొనినాఁడు. ఆముక్తమాల్యదను వేంకటేశ్వరునకుఁ గృతినిచ్చెను. శ్రీకాకుళాంధ్ర విష్ణువు తన కలలోఁ గనఁబడి, యాముక్తమాల్యదను శ్రీవేంకటేశ్వరునకుఁ గృతినిమ్మని యాన తిచ్చినట్లు కవి యీక్రిందివిధముగా వ్రాసికొనెను.

కం. అంకితమొనరింపు నీకల
వేంకటపతి యిష్టమైన-వేల్పగుటఁ దదీ
యాంకితముచేయు మొక్కొక
సంకేతము గాకతఁడర-సన్నేఁగానే.

(ఆముక్తమాల్యద, పీఠిక 16వ పద్యము)

శ్రీకృష్ణరాయలు కృతినందిన పారిజాతాపహరణమునందు చతుర్థాశ్వాసమున నిట్లున్నది.

కం. శ్రీవేంకటగిరివల్లభ
సేవాపరతంత్ర హృదయ చిన్నవదేవీ
జీవితనాయక కవితా
ప్రావీణ్య ప్రతీక కృష్ణరాయ మహీశా.

(పారిజాతాపహరణము. ఆ. 4. ప. 1.)

శాసనములవల్ల గూడ మనకు కృష్ణరాయనికి వేంకటపతియిష్టదైవమని తెలుపుట కాధారములున్నవి. ప్రతాపరుద్రగజపతిపై దండెత్తిపోయి ఉదయగిరి పట్టుకొని తిరిగి విజయనగరమునకుఁ బోవుమార్గమున శ్రీకృష్ణరాయలు తిరుపతికిఁ బోయి దేవునకుఁ గనకాభిషేకమును, మణిరత్నఖచిత బంగారు కడియములును బహుమానము జేసినట్లు తిరుపతిలో నున్న మూఁడుశాసనములవల్లఁ దెలియుచున్నది.[1] అక్కడనే తనయొక్కయుఁ దన రాణులయొక్కయుఁ దామ్రవిగ్రహముల చేయించి దేవాలయములోఁ బ్రతిష్ఠించినట్లు మతియొక యాధారమున్నది.[2] ఈవిగ్రహములు ప్రస్తుతము గూడ నచ్చటనే గలవు.

రాయలు విష్ణ్వాలయములకు వ్రాయించిన కొన్ని శాసనములు.

1 శ్రీకాకుళపుఁదెలుఁగు రాయనికిఁ గృష్ణరాయలచే నీయఁబడిన శాసనము.[3]

రాయలు కళింగ దేశముపై దండెత్తిపోయి నప్పుడు విజయవాటికయందుఁ దన సేనానాయక పరివారబృందముతోఁ గొన్నిదినములుండి, శ్రీకాకుళాంధ్రవిష్ణువును సేవింపఁబోయి అక్కడ స్వామికి వ్రాయించిన దానశాసనము.

ఈశాసనము తేకి బట్టియే కీర్తిశేషులైన శ్రీలక్ష్మణరావుగారు ఆముక్తమాల్యదరచనా కాలము నిర్ణయించిరి.

2 శ్రీసింహాచల నృసింహస్వామికి వ్రాయించిన దానశాసనములు.

1 శా. శ. 1438 (క్రీ. శ. 1516) ధాత సం॥ చైత్రబహుళ 12.*

2 శా. శ 1441 (క్రీ. శ. 1519) ప్రమాది సం॥ శ్రావణ శు 13.‡

1. A. S. R. 1908—1909 Page 176. and also Epigraphists Report Madras 1889.
2. A. S. R 1910—11 Page 188 Plate xxvi
3. Elliots' Collections page 547.
లక్ష్మణరాయ వ్యాసావళి పుట 33—34
* Epi. R. No 243. 249 of 1899.
శ్రీ రామమూర్తి గారి కవిజీవితములు. పుట 509
‡. 244 of 1899. కవిజీవితములు పుట 576—578

3 శ్రీతిరుపతి వెంకటేశ్వరస్వామికి దానశాసనములు. పై వానిని నుదహరించియున్నాము.

రాయల విష్ణ్వాలయ ప్రతిష్ఠాపనలు

విజయనగరమునందు రాయలు క్రిందవివరింపఁబడిన విష్ణ్వాలయముల నిర్మించినట్లు తెలియుచున్నది. అవి నేటికిని తన్నగరద్రష్టలకు శిథిలములై యుండి శోచనాగోచరమౌను. నేను గూడఁ జూచి వాని వర్ణన 'హంపి—విజయనగరము' అను వ్యాసమునందొనర్చియున్నాను. ఆవ్యాసము 'భారతి' సంచికలలోఁ జూడఁదగును.

(1) కృష్ణస్వామి దేవాలయము 1 ఈదేవాలయములోని శాసనమువల్ల రాయలు దీనిని 1513వ సం॥మున నిర్మించినట్లు తెలియుచున్నది. నేఁడు దేవాలయ మంతయుఁ బూర్తిగా శిథిలమై కొన్ని భాగములు మాత్రము, అగ్రహారాల శాఖవారిచే సంరక్షింపఁ బడియున్నవి. కళింగదేశముపై దండు వెడలినప్పుడు కృష్ణరాయలు కృష్ణ విగ్రహము నొకదానిఁ దెచ్చి యిద్దాని నిందు ప్రతిష్ఠించెను. ఆవిగ్రహ మిప్పుడు మద్రాసు మ్యూజియమునందున్నది.

(2) హజారరామస్వామి దేవాలయము.

ఈదేవాలయము కృష్ణరాయనిచే 1513వ సం॥మున ప్రారంభింపఁ బడినట్లు తెలియుచున్నది. ఇందలి శిల్ప మత్యద్భుతముగా నున్నది. ఈదేవాలయ మంతయు శిథిలము గాక ప్రస్తుతము బాగుగనే యున్నది. ఈదేవాలయమునందు విశేషములు పెక్కులు గలవు. ముఖ్యముగా గోడలపై రామాయణ భారత గాథలు చక్కగా చెక్కఁబడి యున్నవి. ఇందులో శైవవిగ్రహములు గాన్పించుచున్నవి. దీనిని బట్టి ఆకాలమునందు అన్యోన్యమత వైషమ్యములు లేనట్లు తెలియుచున్నది.2 ఈ దేవాలయము రాయల యంతఃపుర సమీపముననే కట్టఁబడినది. ఇది రాజులకును రాణులకును ప్రత్యేకముగా దేవతాదర్శనము నిమిత్తమై కట్టఁబడిన దేవళముగానోపు.

(3) విఠలస్వామి దేవాలయము.

ఈదేవాలయము కృష్ణరాయనిచే 1513 వ సం॥మున ప్రారంభింపఁబడినది. ఇది రాయల కాలములోఁ బూర్తికావింపఁబడలేదు. 1564 వఱకును బూర్తికానట్లు తోఁచుచున్నది. కృష్ణరాయల తరువాత విజయనగరరాజ్యమేలిన యచ్యుతరాయలు దీని కట్టడమునకుఁ బూనుకొనెను.

(4) ఉగ్రనృసింహవిగ్రహము.

ఈయత్యద్భుత విగ్రహము నచ్చట నున్న గోడపై శాసన మనుసరించి యీవిగ్రహము 1528వ సం॥రమున నొక బ్రాహ్మణునిచే చెక్కఁబడినట్లు తెలియుచున్నది. ఈవిగ్రహము 22అడుగులయెత్తుండి, ఒక్క శిలనుండియే చెక్కఁబడినది.

రాయలు విశిష్టాద్వైతి—వైష్ణవాగ్రేసరుఁడు

కృష్ణరాయకృతాముక్తమాల్యదయే యితఁడు వైష్ణవాగ్రేసరుఁడని వెల్లడిచేయుచున్నది. ఆముక్తమాల్యదయందు గోదా విష్ణుచిత్తుల కథ వ్రాయఁబడినది. కాని యీకథలో (విష్ణుపురాణాంతర్గత) ఖాండిక్యకేశిధ్వజ సంవాదమును, వరాహపురాణాంతర్గత మాతంగ బ్రహ్మరక్షస్సంవాదమును, గురుపరంపరా ప్రభావగతమైన యామునాచార్య చరిత్రమును సందర్భములేకయే ఏదియో యొక సందర్భమును గల్పించి, కవి కథను ముడిపెట్టినాఁడు. ఈకథ మతిసిద్ధాంతకమైనది. వేదాంత మతసిద్ధాంతము లందు ప్రవేశము లేనివారికి బోధపడదు. కవిత్వము పాషాణ పాకమందుండుటచే సామాన్యులకు బొందనే బోధపడదు. విష్ణుచిత్తుఁ డిచ్చిన వేదాంతోపదేశముఁ బట్టియు 3 మాతంగ బ్రహ్మరక్షస్సంవాదము ననుస

---

1. 'Hampi Ruins' by Longhunst Page 96
2. "Although a Vaishnava Temple, several Savaite Figures appear on these and other pillars in the Temple, thus showing great obsence of bigotry". Hampi Ruins page 72.
3. ఆముక్తమాల్యద. తృతీయాశ్వాసము. పద్యములు 8. 9. 10. మరియు పద్యము 13- చూడవలెను.

రించినది, కృష్ణరాయలకు విశిష్టాద్వైత ప్రావీణ్యమత సంప్రదాయములు బాగుగాఁ దెలియునని స్పష్టము. యామునాచార్యచరిత్రముకూడ నీసంగతియే తెలుపుచున్నది. నాల్గవ యాశ్వాసమునందు యామునాచార్యచరిత్రము ప్రతిపాద్యము. ఇంతియేకాదు కృష్ణరాయలు వైష్ణవశిఖామణి యని నిరూపించితిమి. ఇఁక నితనియొక్క పరమతాభిమానముగూర్చి వ్రాయుచున్నారము.

రాయల యన్య మతాభిమానము

పంపాక్షేత్రమందున్న విరూపాక్షస్వామికిఁ గోపురమును, లోన సభామంటపమును రాయలు కట్టించినట్లొక శాసనమువల్లఁ దెలియుచున్నది.1 అదే స్వామికిఁ గొన్ని గ్రామములను దానముచేసినట్లు మఱియొక శాసనమువలన దెలియుచున్నది 2

రాయల యంకితపురమున నున్న గణపతి దేవాలయమునకుఁ గొన్ని గ్రామములు దానముచేసినట్లు శంకలాపురమునందలి యొక శాసనమువల్లఁ దెలియుచున్నది. 3

అవియేగాక కాళహస్తి, తిరువణ్ణామలై, శ్రీశైలదేవాలయములను వృద్ధిజేసి రాయలువానిని బాగొనర్చెనని వినుచున్నారము. 4

కవులు—పురోహితులు

ఇతని యాస్థానమందు వైష్ణవమతపక్షపాతులైన పెద్దనాది కవులు గాక కేవలము శైవులగు ముక్కుతిమ్మన్న, ధూర్జటి, మాదయ్యగారి మల్లన మొదలగు కవులుగూడనున్నట్లు మనమెల్ల నెఱింగిన విషయమే. కృష్ణరాయని ధరణికోట శాసనము సం॥ 5 తన పురోహితులైన రంగనాథ దీక్షితులకును, శివాదీక్షితులకును, రెండు గ్రామములు ధారపోసినట్లున్నది. దీనిబట్టి కృష్ణరాయలు స్మార్తగురువుల నవలంబించినట్లు తెలియుచున్నది. కేవలము వైష్ణవగురువుల ననుసరించి స్మార్తులను నిరాకరించినట్లు కనఁబడదు.

ఇట్టి స్వమతాభిమానులు, పరమతాభిమానులు నగు మహారాజులకాలమునందే కదా 'నెల మూఁడువానలు—పండగురిసి' ప్రజలు సౌఖ్యవంతులై యుండుటయు, సర్వమతాభివృద్ధిగలిగి నాగరికత హెచ్చుటయును! కృష్ణరాయ లాంధ్రులకుఁ బూజనీయుఁ డగుటవల్ల అతని మత మెట్టిదో ఆంధ్రసోదరులకుఁ దెలియఁజేయుటయే వ్యాసలేఖకుని ముఖ్యోద్దేశ్యము. పాఠకులు దోషముల మన్నింతురుగాక!

1. Epi Indi-i- 366. Indian Antiquary xxiv-205
2. Journal of the Royal Asiatic Society. Page 394—395.
3. South Indian Inscriptions. page 132. Epi. Indi. iv—266.
4. " The yet-remembered Ruler of a Long-Forgotten Empire'' by S. Kristnaswami Ayyangar. page 18. "He corried out lorge works to restore and enhance the magnificience of the Saiva shrine in the neighbourhood at Kalahasti After the war was over he is found travelling in the regions at the Udayagiri-rajyam repairing damages and making additions to the temples at Srisailam and shobilam. Then came in its turn the great Siva Temple at Tiruvannamalai—
5. కవిజీవితములు పుట. 507. "తన పురోహితులు సర్వక్రతు సర్వతోముఖయాజులైన రంగనాథ దీక్షితులకును, శివాదీక్షితులకును 1 అమ్మదళ్ళబోలుసీమలో ధారాపూర్వకముగా నిచ్చిన క్షేత్రపట్టి 2 గ్రోవకుంట.

1 [పెనుమెచ్చ సత్యనారాయణరాజుగారు]

2 [ఓలేటి సత్యనారాయణగారు]

ఏవాఁడు పదార్థీకరణముద్వారా శాశ్వతశబ్ద జ్యోతిని ప్రకాశింపఁజేసి నాటినుండి నేటివరకు వెలిఁగించుచున్న లోకమును ఉద్ధరించెనో అట్టి భగవంతుఁడగు పాణిన్యాచార్యుల లోకోత్తరమగు చారిత్రతత్త్వమును ప్రకాశింపఁజేసినచో మన మందఱముఁ గృతకృత్యులము కాఁగలము. విజ్ఞానగాథలయిన నానార్యుల చరిత్రజాతమును మఱవకున్నను గుహానిహితపరబ్రహ్మతత్త్వమువలె నూహాసాధ్యమై యున్నది. పెక్కురు విద్వాంసులు పై తత్త్వమును పెక్కు తెఱంగుల వర్ణించుచున్నారు. అందు నభీష్టార్థముల కొఱకుఁ గ్రమముగఁ గల్పితపద్ధతిఁ గల్పకము విపశ్చిత్తులు తక్కువఁజేయుచున్నారు.

పాణిని చరిత్ర చర్చయందు "కథాసరిత్సాగరము" కొలువదగినదని చెప్పుచున్నది. పాశ్చాత్యుల యుక్తులు, మోక్షమూలర్ భట్టాచార్యుల వచనములు ఆచార్యకాల నిర్ణయమున శిథిలప్రమాణములగుచున్నవి.

కొందఱు వైయాకరణులు పాణిని మహామహోత్సవమునకు యత్నించి పూర్తిగాఁ బ్రయత్నింపనైరి. సంశయోపేతమగు నాచార్య చరిత్రమును విమర్శింపుటకు మేమొక నూతన పథము నాశ్రయించి "పాణిని యెవ్వండు? ఏ కాలమువాఁడు? ఏ యూరివాఁడు? ఎవనియొద్ద శబ్దవిద్యా రహస్య పాటవమును సంపాదించెను? త్రయోదశీ సంబంధమేమి?" ఈతని తలిదండ్రులెవరు?" అనియీ విషయములను నైపుణ్యముగ నిరూపించెద.

తలిదండ్రులు

"దాక్షీం పుత్రస్య పాణినేః" అను శిష్టవచనముచే "దాక్షి" యను పేరు గల యొకానొక సాధ్వికి పాణిని జన్మించినట్లు స్పష్టమగుచున్నది. ఇతని తండ్రి యొక మునిప్రవరుఁడని యూహింపవచ్చును. ఏలనన "పణిన్" శబ్దముకంటె "అణ్" ప్రత్యయము వచ్చి గాని "ధ" సంజ్ఞయందు "ఛ" ప్రయోగించుచున్నది. "గాథివిదాథికేశి గణిపణినోః" అను సూత్రమున నాచార్యుఁడు నిషేధించును "పాణిన" శబ్దము వ్యాఖ్యానముఁజేయును. "తస్యాపత్యం పాణినిః" అని నిశ్చయించె.

"భగవత్పాణినిజ శాస్త్ర తాత్పర్య నిర్ణయః" అను వైదికప్రయోగము ప్రామాదికము. "ఫణిన" శబ్దమునుండి "పాణినీయము" కాదు. మహర్షి యగు పాణినివలన పుట్టినదగు దాక్షియందు వైయాకరణ కులగురువగు పాణిని యవతరించెననుట నిర్వివాదము.

జన్మస్థానము

పాణిని "తూదీశలాతుర" అను సూత్రమున శలాతురయను నొకజానపదమును నిర్ధరించెను. శలాతురీయ శబ్దము పాణిని పర్యాయముగా ఖ్యాతనామలు నాలుగోట్లఁ బ్రయోగించిరి. దానంజేసి పండితులు పాణిని శలాతురమను జనపదమున జన్మించెనని వాకొనుచున్నారు.

కాల నిర్ణయము

ఆచార్యుల కాలనిర్ణయము కొందఱు లోకులింక కారణము నిశ్చయింపలేక సందేహమందిరి. మఱికొందఱు కొంతకాలము ప్రయత్నించి విఫల మనోరథులైరి. ఇంకఁ గొందఱు తమ యుక్తిబలముచే నేదో కాలనిర్ణయముఁ జేయుటకుఁ బూనిరి. గాని వారి యత్నములన్నియు వ్యర్థములై సంధి లేమియయ్యెను. కావున మేము నూతనపద్ధతిని వినియోగించి వ్రాసెదము.

అగుఁ గొట్టకొలంది నిర్ణయము కొంచెము పొసఁగు నాలించుడుగాక. ఐంద్రచాంద్రాది ప్రాచీనవ్యాకరణములు పెక్కులున్నను పాణిని లౌకికాలౌకికభాషా సాధారణమగు నాశ్రయించియు గదా సూక్ష్మ వ్యాకరణమును రచించెను.

అందు (వ్యాకరణమునందు) మంత్రములయు, బ్రాహ్మణములయు, బ్రాహ్మణకల్పములయు, ఇతర వైదికగ్రంథములయు, విలక్షణ ప్రయోగములు వ్యాఖ్యానముఁజేసియు లౌకిక భాషయందుఁ బాణిని తొల్లి మూలభాగము గొనెను. ఆచార్యుఁడు

ములు ప్రామాణికములేల కాలేదు? లేక పురాణశబ్ద సంస్కారణము కష్టతరమని విడిచెనా? కాదు. కాదు. లౌకికభాష ననుసరించిన ప్రయోగములు పదనియమములై కల్యాది నిబంధనముచే విరలవిరలములుగాఁ గన్పట్టెడినిగదా! అపౌరాణిక శబ్దము లైదారు సూత్రముల చేతనే సంస్కారణ శక్యములై యున్నవి. ఇట్లున్న పురాణగత శబ్దములను వ్యాకరణ సమ్మతి విషయములుగాఁ బాణినియేల చేయఁడాయెను? దానంజేసి పాణిని పురాణములకంటెఁ బూర్వుఁడని యెంచుము. పాణినికాలమునాఁటికిఁ బురాణేతిహాసములు గ్రంథములు పుట్టియుండవు. అందువలన నాయాయి శబ్దములు సంస్కరింపఁబడలేదు. స్వైరవిహారధీయులగు పురాణకర్తలు మహర్షులు అపాణినియశబ్దములను ఆర్షత్వముచేత (ఋషిప్రోక్తము) సాధుత్వమును దలంచుచు వైయాకరణమార్గము ననుసరింపరైరి.

మహాకవి ప్రయుక్తములగుటఁ జిత్రామాదులు సాధువులై కావ్యములందుఁ గూడఁ గానఁబడుచున్నవిగదా! పురాణకాలముకంటె నాచార్యులు ప్రాచీనులు కావుటం జేసియే పాణిని నవవ్యాకరణ రహస్యవేదియని యాదికావ్యమగు రామాయణము, ముక్తకంఠముతోఁ బలుకుచున్నది. ఐంద్రము, చాంద్రము, కాశకృత్స్నము, కౌమారము, శాకటాయనము, సారస్వతము, చాపిశలము, శాకలము, పాణినీయమనునవి తొమ్మిది వ్యాకరణములు "తత్త్వనిధి" యందుఁ జెప్పఁబడినవి. ఇందుచే వాల్మీకి రామాయణముకంటె పాణిని పురాణపూర్వుఁడని స్పష్టమేకదా! వైదికపౌరాణిక కాలముల యంతరాళమున నున్న పాణిని యుదాత్తానుదాత్తస్వరిత స్వరములం గ్రహించి వైదికవాణిచే, తనచే వ్రాయఁబడ్డ యష్టకమును బఠించవలెనట విమర్శకులకు విశేషాంశము గాదు. అట్లుకానిచో నష్టకము సుస్వరోపేతమై యుండదు. (అనఁగా వైదిక పురాణకాలముల మధ్యమందున్నవాఁడు) పాణిని స్వాధ్యాయవైదికభాష నాశించినవాఁడై యక్కడక్కడ లుప్తవిభక్తిక పదములచే సూత్రములు సూత్రించినవాఁడాయెను.

అంతియగాక వైదిక కాలాంతిమ దశయందు సత్పుత్రములైన మండలబ్రాహ్మణము మొదలగు నుపనిషత్తులయందు పాణినీయవ్యాకరణమును అణుమాత్రమైన నుల్లంఘింపక శుద్ధ సంస్కృతముచే వాడఁబడియున్నది. అందువలన పాణిన్యాచార్యులు పురాణేతిహాసకాలములకంటెఁ బ్రాచీనుఁడని తలంతుము. మఱియు సంస్కృతము యొక్క సంస్కారణము పాణినీయవ్యాకరణముచేతనే సిద్ధించెనని నూతనులు అభిప్రాయము పడుచున్నారు. "తస్మాత్ సంస్కృతి వాగుపద్యతే" అని వైదిక కాలాంతిమ గ్రంథములయందు సంస్కారణముచే గీర్వాణివాణి వ్యపదేశించుచున్నది. ఆకారణమున పౌరాణికకాలమునకంటెఁ బాణినియర్వాచీనుఁడనుభావము సమున్మీలింపఁబడె.

మఱియు "బ్రాహ్మణేన నిష్కారణో ధర్మః షడంగో వేదోఽధ్యేయో జ్ఞేయశ్చ" అనియు వినంబడు. ఇతరవ్యాకరణములు లోకభాషా మాత్రోపయుక్తములగుటఁ బాణినీయ వ్యాకరణమే వేదాంగమని విద్వాంసులు వాకొనుచున్నారు. దానంజేసి వైశ్రుతి యుత్పత్తికాలమందు పాణినీయ వ్యాకరణము వినియోగింపఁబడెనని విమర్శకులకుఁ దోఁపకపోదు.

అదియునుంగాక. శ్లో॥ పాణినీయం మహాశాస్త్రం। పదసాధుత్వలక్షణం। సర్వోపకారకం గ్రాహ్యం। కృత్స్నం త్యాజ్యం నకించన॥ అను పరాశరోపపురాణ ప్రామాణ్యబలముచేఁ బురాణకాలముకంటె నాచార్యులు ప్రాక్తనులు అని ఢంకాబజాయించి చెప్పుచున్నాము.

ఈపద్యము తరువాతివారిచే వ్రాయఁబడెనను నవీనపరిశోధకుల చిరాంచికపుభాషచేఁ బరాశరకృతపురాణము కాదను హేతువు త్యాజ్యము. "యస్కాచ్ఛ్రోత్రే" యని పాణిని సూత్రించుటఁ దాను "యాస్కాచార్యు"ని కంటె నర్వాచీనుఁడ నని తెలిపె. పాణిన్యాచార్యుని చరమవయసునందు బాదరాయణుఁడు జన్మించెను. అట్లుకానిచో "పారాశర్యశిలాలిభ్యాం భిక్షునటసూత్రయోః" అను సూత్రమునయందు పారాశర్యగ్రంథము పుట్టియుండదు. పాణి

వ్యాఖ్యాతల మరణానంతరమున వేద వ్యాసునిచే మహాభారతాది గ్రంథములు వ్రాయబడ్డవని మా నిశ్చితాభిప్రాయము.

పాశ్చాత్యులు వైదికగ్రంథములు రమారమి నాలుగు వేల సంవత్సరముల నాటివని నిర్ణయించి యున్నారు. దీనిలో మాకేకీభవమైన యుక్తి యొకటి గానరాదు. కలియుగాదిని వేదములు దయార్ద్రహృదయులచే ప్రకాశింపబడ్డవని మా పెద్దల సిద్ధాంతమునే నమ్ముచున్నాము. ఈ యుక్తిచేతనే గదా తిలకులు అయిదువేల యేండ్లకు క్రిందటివని నిర్ణయించుటకు తక్కువగుచున్నది. అందు ముందు వేయి సంవత్సరములు మంత్రబ్రాహ్మణోపనిషత్తుల క్రింద విడిచిపెట్టుదము. వైదిక కాలాంతము నకేయుండే పాణిని గలడని నిశ్చయముగా జెప్పగలము. కాన రమారమి నాలుగు వేల వత్సరముల నాటివాడు పాణినియని చెప్పవచ్చును. లోకమాన్య తిలకు వాక్యములుగూడ నీపై సిద్ధాంతమును బలపరుచుచున్నవి.

పాణిని క్రీస్తుశకమునకుం బూర్వము (B C) నాలుగువందల యేండ్లనాటివాడను పాశ్చాత్యుల విచిత్ర సిద్ధాంతము గననగును. “యవనమాతు లాచార్యాణా మనుగతి” యను సూత్రమునందును “యవనాల్లిప్యామితి” వార్తికమందును యవనపదము గ్రహింపబడుటచేయును గ్రీకుఖండాంతర్గతమగు గ్రీసు దేశాధిపుడైన యలెగ్జాండరు మనహిందూదేశమునకు వచ్చిన తర్వాతనే పాణిని కాత్యాయనులుగలరను కొంత మంది యూహాపోహప్రమాదికమైనదిగా గన్పట్టెడిని. “నమ్లేచ్ఛితవై। నాపభాషితవై। మ్లేచ్ఛోహవా ఏషయదపశబ్దః” అను శ్రుతివాక్యముచే నలెగ్జాండరు నకుం బూర్వమే భారతఖండమున మ్లేచ్ఛజాతి గలదని దృఢముగాం జెప్పవచ్చును. అయినా మ్లేచ్ఛశబ్దమునకు యవనపదము పర్యాయపదము కాదని చెప్పుటకు నెవ్వని యాజ్ఞయు లేదు. ఈ మార్గముచేతన నంతరాఖ్యకాలమునం బాణిని యున్నాడను ప్రతిపాదించు సిద్ధాంతమును గూడ ఖండితమయ్యె—

పాణిని కాత్యాయనులు భిన్నకాలము వారా?

పాణిని యనంతరము చాలవాళ్ళకు వ్యవహారిక దోషముల వలన భాషయందుం గలిగిన వికారశబ్దములను సాధువులుగాం జేయుటకై కాత్యాయనుడు వార్తికపాఠమును రచించెనని అభిప్రాయవాదులగు పాశ్చాత్యులు పాణిని కాత్యాయనులకుం గల్పించిన భిన్నకాలత్వమును సిద్ధాంతీకరించుటకు హేతువు మృగ్యము. వార్తికములచే సంస్కరింపం బడిన నాలు లక్షణములను పాణినికంటెం బ్రాచీనులగు శాకటాయన కాతంత్రాది వ్యాకర్తలచే ముంగల సంస్కరింపంబడినట్లుగాం గనుగొనుచున్నాము. “సపూర్వాత్స్తోరనాన్” అని పాణిని సూత్రించెను. “అసామాన్యాతివక్తీనాః” అని వార్తికకారుడు సవిమర్శకరణమొనర్చె. “సపదాత్స్తోరనామ్నవతి” అని శాకటాయన వ్యాకరణమందు సూత్రము కానంబడుచున్నది. “ప్రత్యయేభాషాయాం నిత్యమ్” అని వార్తికనిహితమైన కార్యమును “ప్రత్యయే” అను సూత్రముచే శాకటాయనుడు సాధించెను. ఈరీతినే “అధ్వధరిమాసేన” అను వార్తికముచేతం గాత్యాయనుని యొక్కయు ప్రజ్ఞత్వముచే విజ్ఞాతమైన ప్రయోగము గాతంత్రవ్యాకరణమునందు “గత్యాంతరధ్వమానే” అను సూత్రముచే సంస్కరింపంబడినది. ఈరీతిన వార్తికవ్యాకృతప్రయోగము లు పాణినికంటెం బూర్వమగపడుచుండుటం జేసి పాణిని కాత్యాయనులకు విభిన్నకాలకల్పనము బుజా వగుచున్నది.

గురువు; విద్యాభ్యాసము

ఈ మనపాణినీయాచార్యులు విద్యాగ్రహణ సమయమున గురుకులవాసము నాశ్రయించి విద్వచ్ఛాస్త్రములను ప్రాచీన వ్యాకరణములను సావధానముతోం జక్కగా నభ్యసించెను. పాణిని తపో మహిమచేత శబ్దవిద్యాకరహస్యమును సంపాదించె నను వాడుక విశ్వాసార్హమైనది కాదు. ప్రాచీన వైయాకరణులగు శాకటాదుల మతభేదముల నెఱిగి

కొన్ని తత్త్వ్యాకరణ జ్ఞానమును స్ఫుటముగా వచ బోధించుచున్నాఁడుగదా! (మాధవుఁడు సిద్ధాంత కౌముది) ఈతఁడు ఉపవర్షునితోడ విద్య నభ్యసించె నని కథాసరిత్సాగరము వలనఁ దెలియుచున్నది. (అనఁగా వీనిని గురువు ఉపవర్షుఁడు.)

వర్ణసమామ్నాయము

అధికతపస్సు చేసి నీశ్వరుని ప్రీతునిఁ జేసెఁ బ్రత్యక్షమై వర్ణసమామ్నాయమును శివుఁడు ఢక్కానాదరూపమున ప్రకాశమార్గమును నుపదేశించెనని భక్తిపరవశులగు జనులు తలంచెదరు. (నృత్తావసానే నటరాజ రాజః ఇత్యాదు లరయుఁడు) ఈవర్ణసమామ్నాయము ప్రాచీనశాకటాయన వ్యాకరణాదులయందుఁ గల్పింపఁబడి వైశిష్ట్యమును బొంది వర్ణరాశియై మనకు లభించుచున్నది. ప్రాచీనవ్యాకరణములో "అ, ఇ, ఉణ్, ఋలృక్, ఏఓఙ్, ఐఔచ్, హయవరట్, లణ్, ఞ, మ, ఙణనమ్ జబగడదశ్ ఝభఘఢధష్, ఖఫఛఠథచటతవ్, కపయ్, శష, స, అం, అః ≍క ≍పర్, హాల్ అని [illegible]. ప్రాక్తనవ్యాకరణములందు దీనియందు ... క్రమముగా బ్రహ్మ బృహస్పతికిని, బృహస్పతి యింద్రునకును, ఇంద్రుఁడు భరద్వాజునకును, భరద్వాజుఁడు ఋషులకును, ఋషులు బ్రాహ్మణులకును నుపగ్రహించిరి "ఏవమేతం ప్రబ్రూయాత్ బ్రహ్మరాశిః" అని వర్ణసమామ్నాయము పాణిని కంటెఁ బ్రాచీనమైనదని ముక్తకంఠముతోఁ జెప్పఁబడియున్నది. అందుచేత శాకటాయన వ్యాకరణమునందును, "సిద్ధో వర్ణసమామ్నాయః" అని సూత్రింపఁబడె. ఇట్టివిధమున నీయకారాదివర్ణరాశి గురుశిష్య పరంపరగాఁ బాణినికి శ్రోత్రగోచరమాయెను. అందు పాణినిబుద్ధి కౌశలముచేత విశేషముగా ననుబంధించుచు నేదేని రీతులు యథాయోగ్యరీతుల నాలోచించి కొంతయైన గొఱంతలేని దృఢప్రతిష్ఠమైన వ్యాకరణమును వ్రాసికొనెను. ఈరీతిగాఁ బాణిని ఋషి గురుకులవాసము చేసి సనవద్య విద్య నభ్యసించి సర్వజ్ఞానీయమును, సర్వాభిలాషణీయమును నగు బుద్ధి వైశద్యమును సంపాదించెను.

పాణినియొక్క విజ్ఞానము ఎంతవరకుఁ గలదో, భాష్యకారులు పరీక్షించెను. భాష్యమునందు వృద్ధిసూత్రమున నీవిషయముఁ గూడఁ జెప్పెను. ప్రమాణభూతుఁడైన పాణిని దర్భపవిత్రపాణియై, పవిత్రకాశప్రదేశము మీఁద ప్రాఙ్ముఖముగాఁ గూరుచుండి గొప్ప ప్రయత్నమున సూత్రముల రచించెను. వానిలో మాత్రమాత్రమైన వ్యర్థమగుసూత్రము లేదు. ఈవ్యాకరణమునందు వర్ణవైయర్థ్యము లేదు. కావునఁ బాణినిమతప్రాశస్త్యము స్పష్టముగాఁ దెలియుచున్నది.

గ్రంథములు

ఇత్తెఱంగున గురుకులవాసక్లేశమును లెక్కఁగొనక పాణిని నిత్యప్రత్యాహారాభ్యాసంబున, మన స్సాహిత్యమునకు ననవద్య విద్య వలనఁ గలిగిన ధాతు పాఠాధికమైన యష్టాధ్యాయిని రచించెను. పాతాళ విజయము అను కావ్యమును గూడ వ్రాసెను. వ్యాకరణశాస్త్రమునఁ దెక్కగశక్తిగురుఁ గాంచెను.

ఈవిధముగా భగవంతుఁడగు పాణిని వ్యాకరణాధి రాజ్యసింహాసనాసీనుఁడై భౌతిక శరీరము వీడి యశఃకాయముచే సజీవులగు మనలనందఱ నందకొందఱకు హృదయంగములుగాఁ జేసెను.

త్రయోదశి

పాణిని వ్యాచార్యులు త్రయోదశినాఁడు దేహత్యాగము చేసెనని యందురు. నాఁటినుండి నేటివఱకు త్రయోదశినాఁడు వ్యాకరణాధ్యయనము చేయుట లేదని గురుశిష్య పరంపరగా సంప్రదాయమై నేటికిని వాడఁబడుచున్నది. పాణినికాత్యాయనులు శిష్యులు నొకరినొకరు శపించుకొని కైవల్యము నొందిరను వార్త విశ్వసనీయము కాదు. అనాధ్యయనము, అని త్రయోదశి నాఁడు వ్యాకరణము పఠించువారు కాముచి పఠింపరు. ఈరీతిని పాణిని, త్రయోదశి తిథులకు పరస్పర సంబంధము వైయాకరణసంప్రదాయము.

ఈవిధ మాహాత్మ్య సంస్మరణార్థము వైయాకరణులచే నిరూపింపబడినది.

శ్రీ జార్జి చక్రవర్తి గారిపై పద్యములు

[దేవరాజ సుధీమణిగారు]

సీ. శ్రీమించునే రాజు సితకీర్తిచంద్రికల్ దశదిశాంగనల చందనపు బూఁత
దీపించునే యినుతేజ వికాసంబు బ్రహ్మాండగృహము దీపంబు వెలుఁగు
విలసిల్లునే దివ్యవిభు మహావిభవంబు విబుధ సమూహంబు విలసనంబు
దళుకొత్తునే ఘను దాన ధారస్ఫూర్తిగ కొల్చువారల కోర్కె గొనబుపంట
గీ. యతఁడు వెలుఁగొందు భరతఖండాదిరాజ్య
భద్ర సింహాసనాధ్యాసన భవ్యమూర్తి
యఖిల కవిజన వాగ్మిభ వాదివర్తి
చతుర నయవర్తి శ్రీ జార్జిచక్రవర్తి

శా. దుర్వారుల్ ధృతరాష్ట్రదేశకలితుల్ దుర్యోధనాగ్రేసరుల్
సర్వారాతులు దూల భీమ విజయోత్సాహంబుమై గీర్తియుం
బర్వన్ ధర్మజుఁబోలి హస్తినపురిం బట్టాభిషిక్తుండవై
యుర్విం దాల్పుము సేతుశీతనగ మధ్యోర్వీతలాధీశ్వరా

ఉ. గండము సూమతంబు ధనికత్వము గుండెదిగుల్ కులాంగనా
మండలిలందు బోతులకు మాన్యము పేదజనుల్ ప్రభుత్వపుం
దండిమ పోలు ప్రూరనృప శాసనమండలి వాసె విక్రమో
చ్చండ దయార్త దస్మరత జార్జిమహాప్రభు పాలనంబునన్

సీ. పాతర్ల విత్తంబు బ్యాంకిమడలఁ బొల్చె వార్తలు మెఱపుఁ దెవార్వమున కేఁగ
గల సముద్రములువ్వ కాల్వలై తనరారె బ్రాంతనాళ్లిరుపులు బారుపులయ్యె
యంత్రముల్ చేత నాయంత్రితంబన బొల్చె నల్లకాశియు బ్రాంతపల్లెయయ్యె
బహుదేశవార్తలు పంచ ముచ్చటలయ్యె రంగైన పిడుగు పిరంగి యయ్యె
తే. దవ్వుసరిఁగె గాలము సిక్కె దగ్గెఁ బుడమి
చదలు నెలమును సమమయ్యె జగము గరత
లామలక మయ్యె నాంగ్లేయ భూమిపాల
చతుర రాజ్యంబు దానింద్రజాల మొకో

గీ. అవని తారలు సూర్యచంద్రాంబునిధులుఁ బాలు మనెందాఁక నందాఁక భూరి రాజ్య
ధరితుఁడై రాజ్ఞి మేరితోఁ బరఁగుఁ గాత రమ్యగుణపాళి శ్రీ జార్జిరాజమౌళి

భాష వ్యుత్పత్తి, వృద్ధి

[కట్టా వెంకటరావుగారు ఎం. ఏ. ఎల్. టి]

"జ్ఞానం సర్వార్థసాధకం" "ఊరకున్నవాని కూరల్లనోపను" మొదలయిన ఆర్యోక్తులు కొన్ని కలవు. ఇవి కాలానుసారముగ వర్తించునేమో కాని వ్యవహారధర్మములో కేవలవిరుద్ధములు. సర్వసాధారణముగా వీని వ్యతిరేకమే నిజము. దినచర్యలో మాటలాడుట అందరికిని ముఖ్యము. మనపూర్వులు మనకు అత్యావశ్యకమైన గాలి మొదలయిన వస్తువులను ప్రబలమైన దేవతాస్వరూపములుగా పరిగణించిరి. అటులనే మన దేశములో వాక్కుకు దేవత. అది శబ్దస్వరూప మయినది. పంచభూతములలోను వాయువుతో సంబంధించి వాయువువలెనే సర్వవ్యాపిగను అమితశక్తికలదిగను భావింపబడుచున్నది. ప్రపంచములో నెక్కడచూచినను ఏస్వరూపమునకైన పేరు వాక్కు లేని స్థలము లేదు. అది చేయజాలని పనియును లేదు. మనపూర్వులు అనగా ఏకీభూతముగా నుండిన ఆర్యులు దీనిగ్రహించి యీ కాలోలును భాషను దేవతగా పరిణమింపజేసి ఆరాధించిరి. మనదేశములో సృష్టికి నాథుడైన బ్రహ్మకు వాగ్దేవత సహధర్మచారిణియై సృష్టికార్యములో సహకారి యగుచున్నది. బ్రహ్మ సృష్టించిన ప్రతి వస్తువుకు నామకరణము జేసి వ్యవహారములోకి తెచ్చుభారమామెది. ప్రతివస్తువుకు ప్రాణముకన్న నెక్కువైన పేరనెడు రెండవప్రాణము నిచ్చి భూమిపై శాశ్వతస్థితి నొసంగును. వస్తువు నశించినను పేరు మాత్రము శాశ్వతము. భాషయొక్క ప్రాముఖ్యత ఇట్టిది. భాషను పరదేవతగా భావించి ఆరాధించుట మన పూర్వుల బుద్ధివిశేషమును చూపుచున్నది. వారు దాని ఆధిక్యతను అవసరమును గ్రహించిరే అను స్పష్టముగా భాషయందు పావనభావమును కలిగించుటచే భాష నొకదేవతగా ప్రచురించిరి. వారిబుద్ధి బలముచేత భాషను సృష్టించి నామములలోనికి తెచ్చి అనేక విధముల వృద్ధిపరచి విపులమైన దేశభాషలను అనుకూల్యముగా సాధించి మనకు విలువలేని వ్యవహారసాధనముగ విడిచిపెట్టిరి. ఎన్నియోపాట్లు బడి పెద్దలార్జించిన ధనమును కష్టసుఖము లెరుగక ఇచ్చవచ్చినట్లు వెచ్చించునో మనులరీతిని మనము కూడ భాషా ప్రసంగమును మరచితిమి. భాషావ్యాకరణమును శాస్త్రరీతిని జేసిన మనము కొంత కర్తవ్యము. దానిజనన మెట్టిదో, స్వరూపమేమో, ఏరీతిని వృద్ధి నొందుచున్నదో, ఏయే దేశముల నెట్లు పరిణమించెనో, ఆయా భాషల పరస్పర సంబంధము మొదలయిన భాషావిషయమైన సంగతులను తెలిసికొనిన మనస్సున కెంతో సంతోషకరముగా నుండును. మానవప్రవృత్తికి వస్తుసంగ్రహము గ్రహించుట యందు కుతూహల మెక్కువ. వాన, మెరుపు, ఉరుము మొదలయినవి ఇట్లెట్లు కలుగుచున్నవని చెప్పిన యెంతో సంతోషదాయకము. సృష్టి విచిత్ర ధర్మములు తెలుసుకొనుట మిక్కిలి ఆనందదాయకము. ఎక్కువ ఉపయోగకరము. భాష సృష్టి[illegible] మానవులలో నొకటి. బాగుగ నాలోచించినయెడల అన్నిటిలోను ఉత్కృష్టమైనది. అన్ని సృష్టి విచిత్రములను తెలిసికొనుటలో నున్న యానందము, ఉపయోగము, మనము మనసా యానందించ ప్రతిదినము వాడుకచేయు భాషాతత్త్వమును గ్రహించుటలో ఇంకను ఎక్కువగా నుండును. కావున భాషను గూర్చియు కొంతవరకు శాస్త్రరీతి నిప్రసంగించి దాని తత్త్వమును తెలుపగలిగిన, భాషకును దాని నుపయోగించు జనులకును కూడ నాలవరకు ఉపయోగకరమని భాషాభిమానులెల్లరును తెలిసి వర్తింపతగిన. (భాషాశాస్త్రమును గూర్చి ఈపుస్తకములో కొంత ప్రసంగింతము.)

భాష యనేక విధములు—సృష్టి వివిధమను భూయిష్టము. ఏవస్తువు కేని మారినప్పుడు దానితో సంబంధించిన గుణరూప పరిమాణాదుల [illegible] కొన్ని భాషలు మనస్సులో పుట్టుచుండును. [illegible] వస్తువులను గూర్చి ప్రసంగించుట [illegible]

ఆ రూపభావములను ప్రకటనచేయు నవసరముండును. ఈ భావప్రకటన సాధనమే భాష యని చెప్పబడు చున్నది. మన యభిప్రాయములను ఏరీతిగా ప్రకటన చేసినను భాషను వాడుక చేయుచునే యున్నాము. అందరును సాధారణముగా వాడుభాష శబ్దరూప మైనది. అయినను శబ్దసాహాయ్యము లేకుండగూడ కొన్నికొన్ని సమయములందు భావప్రకటన చేయ బడుచున్నది. అప్పుడప్పుడు సంజ్ఞారూపమైన భా షను వాడుచున్నాము. మూగవారును పసిపిల్లలును వారి యభిప్రాయములను సంజ్ఞలచే ప్రకటింప జేయుదురు. సామాన్యసంభాషణ సంజ్ఞలచే కొంత మట్టుకు [illegible]డెదము. మానవజాతి [illegible] దూరము లో నున్నప్పుడు సంకేతపూర్వకమైన రంగుజెండా లతోను, రంగుదీపములతోను భావప్రకటన జరుగు చున్నది. ఓడలో నున్నవారు ఒడ్డున నున్న వారి తో ఈరీతిగనే సంభాషింతురు. రైలునడుపుటలో కూడ సంజ్ఞల సహాయ్యమెక్కువ. పరదేశ ప్రయాణ ము చేయునప్పుడు ఆయా దేశభాషలు మనకు తెలి యనిచో సంజ్ఞారూపకమైన భాషయే శరణ్యము. మనుష్యచర్య గమనింపవలెను. మన కేమి కావలయునో దేశస్థులకు తెలిపి వారియొద్దనుండి వానిని సంగ్ర హించవలెను. దీనిమూలమున ప్రబలమైన వర్తకము కూడ సాగించవలసిన సమయము తటస్థించును. మన దేశములో అఫ్గనులు చీనాదేశస్థులు వర్తకము చేయుచు సంజ్ఞలచే వ్యవహారము నడుపుదురు. ఇతర దేశములలో కూడ ఇట్టివి కలవు. ఒక ఉత్తర అమె రికా వర్తకుడు అచ్చటి అనాగరికులతో వ్యవహార ము చేయుచు సంభాషణలో తాము ఉపయోగించు 104 సంజ్ఞలను పేర్కొనియున్నాడు. కేవలవస్తు భావములనే గాక, ఒకటి నిజము, మంచి, చెడ్డ ము దలగు గుణభావములను కూడ కొన్ని సంజ్ఞలచే తెలుపుట చేసెనట. ఇట్టులనే మానవుని నియ మింపబడి యున్న శాస్త్రీయ మతాశ్రమములలో కూడ అనేకమైన భావములను సంజ్ఞలమూలమున చే తులతో [illegible] కాని ఈ సాధనమునం దనేకలోపము లున్నవి. ఆ భావమంతయు ఉపయోగ కరము కావచ్చును గాని నాగరికులచే విపులముగా వాడుకచేయబడుటకు దీనికి సామర్థ్యము చాలదు. సూక్ష్మభావభేదములను తెలుపుచేయు శక్తి చాలదు. భావములు మెండు సంజ్ఞాభేదము స్వల్పము. చీక టిలో గాని ఏదైన చిన్న అడ్డమున్నప్పుడు గాని ఉప యోగించుటకు వీలులేదు. [illegible] వారు సహితము ముఖాముఖి నుండవలెను. సంజ్ఞ లు చేతులతో చేయబడును. కాని చేతులు అనేక మైన పనులు చేయుట కుపయోగింపబడవలెను. ఏదేని కార్యము చేయుచున్న సమయమున [illegible] మాటలాడుటకు వీలులేదు. [illegible] చేతులను ఉపయోగించవలెను. ఎన్ని చిక్కులున్నను పసి [illegible] భావము లన్నిటిని ప్రకటనచేయుటకు తగినంత సామర్థ్యము చాలదు. భావప్రకటనకు వీలులేని సాధ నము కానేరదు. ఈ మొదలగు కారణములచేత సంజ్ఞారూపకమైన భాష భాష కానేరదు.

రెండవది శబ్దరూపకమైనభాష. ఇది అస్పష్టము స్పష్టము అని రెండు విధములు. తిర్యగ్జంతువులు చేయు శబ్దము అస్పష్టము. తిర్యగ్జంతువులు కూడ అస్పష్టమైనను శబ్దరూపకమైన భాషను వాడు చుం డుట మన అనుభవములోనిదే. అరపుల భేదముచే కొన్నికొన్ని భావములను జంతువులుకూడ తెలుపు చేసికొనగలవు. ఒకవిధమైన అరుపుచేత తల్లియు పిల్లయు అన్యోన్యము గుర్తింపగలవు. ఒక కాకి ఒక విధముగ కూసిన మిగిలిన కాకులు గుంపులుగుంపులుగా కూడును. కుక్కలు అరపులలో భేదములను సూ[illegible] [illegible] కలుగజేయుటను కొంతవరకు మనము కనిపెట్టవచ్చును. ఈ చిన్నజంతువులలోనే కాక చీమ మొదలయిన చిన్న జంతువులలో కూడ భావప్రకటన శక్తియున్నట్లు కనుగట్టును. బొమ్మలుకట్టి చీమలు పోవుచున్నప్పుడు చాటకక్యముగాని దగ్గర అడ్డముగా నున్నచో ముందర వెళ్ళిన చీమలు కొన్ని వెనుకకువచ్చి వెనుక వచ్చు చీమలన్నిటికిని ఏదియో చెప్పుచున్నట్లు కాని [illegible] అందులో కొన్ని చీమల

మాట యందు నమ్మకమున్నవి కాబోలును. అట్లు కలియుచున్నవానితో పాటు తిరిగి వచ్చుచు మిగిలిన చీమలను కలియుచు వానిని త్రిప్పుచు పోవుచుండును. ఈ మాటయందు నమ్మకము లేని కొన్ని చివరకు పోయి స్వతంత్రముగా నిర్ధారణ చేసికొని అదే తిరిగి వచ్చుచు చీమలను మరలించును. దీనినిబట్టి చూడ ఆ చీమలు పరస్పరము ఏమేని మాటలాడుచున్నవా యని పొడగట్టక మానదు. ఇట్లు మాటలాడు వాడుక లేనిచో ఏదేని తీపివస్తువునకు స్వల్పకాలములో అన్ని చీమలు పట్టుట కవకాశ మెట్లు కలుగును. ఇది వట్టి యూహాయే కాదు. ఒక పాశ్చాత్య శాస్త్రజ్ఞుడు శబ్దవృద్ధిని చేయు (Microphone) యంత్రముతో ఈ సంగతిని కనిపెట్టినాడట. ఇదే ప్రకారము అన్ని జంతువులలోను భాష వాడుకలో నుండునని యూహించవచ్చును. ఇది శబ్దరూపకమైన భాషయైనను అస్పష్టమగుటచే సంజ్ఞాసాధనమువలెనే లోపభూయిష్టమైనది. ఆయా జంతువులకు తగినట్లు భాషయే యైనను మితిలేని భావప్రకటన సాధనము కానందున సరియైన వ్యవహారభాషగా పరిగణింపబడదు.

మిగిలినది స్పష్టమైన శబ్దరూపకమైన భాష. ఇది మనుష్యులచే వాడుక చేయబడును. మనుష్యుడు తన శక్తివిశేషముచే సంజ్ఞాదులచేతను శబ్దరూపకముగను భావప్రకటన చేయును. మనుష్యులు వాడుక చేయు ఈ రెండవదే భాష యని వ్యవహారప్రసిద్ధము. ఈ విషయమునను మనుష్యుడు జంతువులకన్న అధికుడు. స్పష్టమైన శబ్దభేదములను కలుగజేసి భావప్రకటనకు విపులమైన సాధనమును వాడుకలోనికి తెచ్చెను. అన్ని జంతువులలో వలెనే మనుష్యునియందును శబ్దమును కలుగజేయు శక్తి కలదు. ఈ శక్తియే మనుష్యునియందు అనేక విధముల వృద్ధిచేయబడి భాషగా పరిణమించినది. భాషకు ప్రారంభము జంతువుల అరపులే యని మనము చూచితిమి. ఈ అరపులే మనుష్యునియందు గళవాగంగ కౌశలతచేత క్రమేపి అనేక స్వరభేదములతో భాషగా సృష్టీకరింపబడెను. భాషకు ప్రారంభమైన జంతువుల అరపులకును మొదటి మనుష్యుల మాటలాడు ప్రయత్నమునకును విశేషభేదము లేకపోవచ్చును. దీనినిబట్టి జంతువులకును మనుష్యులకును భాషాశక్తిలో భేదము లేదని చెప్పకూడదు. మొట్టమొదట ఇద్దరును ఒక్క తరగతిలోనే యుండి కొంచెము హెచ్చుతగ్గులు కలిగియుండవచ్చును. కాని రానురాను తరగతికూడ మారి భేదము హెచ్చి పోలికకూడ లేక పోయెను. అనేక కారణములచేత మనుష్యుడు భాషలో జంతువులకన్న అధికుడు. ఇదియే జంతువులకును మనుష్యులకును ముఖ్యభేదము. పసిజంతువు పసిపిల్లడు మొదట సమానమైన స్థితిలోనే యుండవచ్చును. కాని పెరిగినకొలది వ్యత్యాసము హెచ్చు. పసిజంతువు పెరిగినను సుమారు అదే స్థితిలో నుండును. పసిపిల్లవాడు పెరిగి బుద్ధికౌశలతచేత ఏ మహానుభావుడో కాగలడు. ఈ భేదమునకు కారణము అంగనిర్మాణమే. నిక్కగా కాళ్లపై నిలచి ప్రత్యేకము చేతులు కలిగి ఇష్టమువచ్చినట్లు వాడుక చేయబడు చేతులును వాని వ్రేళ్లను కలిగి యుండుట ముఖ్యభేద కారణములు. మనము భాషనుగూర్చి ఆలోచించునప్పుడు భాషాంగములు లేక వాగంగములగూర్చియే ప్రశంస జరుగును. జంతువులకు లేని వాగంగ నిర్మాణమే మనుష్యుని భాషావిషయమున అధికునిజేసి స్పష్టమైన వ్యవహార భాషకు కారణమైనది. మనుష్యభాషకు ఇంత ప్రాముఖ్యతను తెచ్చిన అంగనిర్మాణమును కొంత పరిశీలింతము.

(సశేషము)

ఆంధ్రశబ్ద చింతామణి

[చిలుకూరి నారాయణరావుగారు యమ్. ఎ. యల్. టి.]

ఆంధ్రశబ్దచింతామణి యను వ్యాకరణమును నన్నయభట్టను నొకఁడు రచించెను. ఈగ్రంథము సంజ్ఞాపరిచ్ఛేదము, సంధిపరిచ్ఛేదము, అజంతపరిచ్ఛేదము, హలంతపరిచ్ఛేదము, క్రియాపరిచ్ఛేదము నని యైదుపరిచ్ఛేదములుగా భాగింపఁబడి యున్నది. ప్రతి పరిచ్ఛేదాంతమునందును "ఇతి శ్రీసకలభాషావాగనుశాసననన్నయభట్టవిరచితాంధ్రశబ్దచింతామణౌ......" అను గద్యము కాన్పించుచున్నది. భారతపర్వత్రయమును రాజరాజనరేంద్రాస్థానము నందున్న నన్నయభట్టు రచించెనను లోకప్రతీతి యున్నది. అందా నన్నయభట్టునకు 'వాగనుశాసన' అను బిరుద మొకటి [illegible] చేతనో యీయఁబడి యున్నది. చింతామణియందలి 'సకలభాషావాగనుశాసన' సమాసమునకు 'అన్నిభాషలయొక్క వ్యాకరణములను వ్రాసిన' యని యర్థము చెప్పవలను లేదనియు, 'భాష యంతటికిని, అనఁగా నాంధ్రభాష యంతటికిని శబ్దానుశాసనము చేసిన' యని యర్థము చెప్పవలయుననియు, 'వాగనుశాసన' అను సమాసమునకును నదే యర్థము కావున నీరెండు బిరుదములును నన్నయకు తగుననియు, కావున చింతామణి కర్తయు భారతకర్తయు నొకఁడగుటకు సంశయ ముండఁగూడ దనియు కొందఱు చెప్పుచున్నారు. ఇదిగాక నన్నయనామమును దెలిపినవానియందును [illegible] శబ్దశాసనుఁడే నిరూపము, నానయశాసనుఁ డనియు, ప్రథమాంధ్ర [illegible] దనియుఁ సరిగా వ్యాకరణకర్తవనియుఁ గట్టియే యున్నారు. ఇది గాక భారతావతారికగద్యమునందలి 'ఇది సకలసుకవిజనవినుత నన్నయభట్ట ప్రణీతంబైన శ్రీమహాభారతమునందు......' అను దానికిని, చింతామణిలోని గద్యకును వైరుధ్యము కానరాదు. [illegible] దొకరీతిగను, వ్యాకరణకర్తయందు [illegible] గను [illegible] వ్రాయఁబడిన [illegible] సిద్ధము [illegible]. ఇదిగాక [illegible] శబ్దానుశాసనత్వము నాపాదించిరే యున్నారు. లోకములో నిట్టిప్రతీతి వీరేశలింగముగారు కవుల చరిత్రను వ్రాయుటకు [illegible] స్థిరముగ నాటికొని యున్నది. దీనికి విరుద్ధముగా నిదర్శనములు ప్రతీతియందుఁ గాని, గ్రంథములందుఁ గాని, శాసనములందుఁ గాని భారతకర్తృత్వమునందు ఎవరు చెప్పుటను గానరావు. కావున నిపుడు [illegible] ప్రబలములగు ప్రమాణములు కనఁబడినఁ గాని నన్నయనుండి చింతామణి కర్తృత్వమును తీసివేయుట సులభము కాదు. ప్రతివాదులలో వీరేశలింగముగారు ప్రధానులను, ప్రమాణము లని తమకుఁ దోఁచినవన్నిటిని యొకచోఁ జేర్చినవారును నగుటచేత వీరి కవుల చరిత్రములోని విషయములను తొలుత విమర్శించి పిదప గాని యీయభిప్రాయమును వెల్లడించుటకు వీలులేదు. వీరేశలింగముగారి మొదటి యాక్షేపణము "నన్నయభట్టు రాజాస్థానమున పూజ్యస్థానము నుండుటచే నతని వ్యాకరణము ప్రసిద్ధిలోనికి రాక [illegible], [illegible] కవిజనాశ్రయముతోఁ బాటొక వ్యాకరణమును రచించి రాజనరేంద్రునకైన నిచ్చిన వేములవాడ భీమకవి గ్రంథములను తెలుఁగుఁ బెట్టించెననియు, వాక్యములచే భీమకవి నన్నయ యింటనే సహాయము లభించి [illegible] భార్యనడిగి [illegible] వ్యాకరణమును వింది గోదావరిలోఁ గలిపెననియు లోక ప్రతీతికలదు. కాని భీమన తిరుగాఁ గాలభైరవునిచే గుటచేత నన్నయభట్టు కాలమందుఁ గాని యాతని [illegible] నన్నయయుఁ గాని యున్నట్టు [illegible] మునకు [illegible] లోకములో [illegible] గాని [illegible] కాదు. ఈప్రతీతి [illegible] గ్రంథము చేసినవాఁడు చెప్పకని. అప్పుడు [illegible] [illegible], గాని యుక్తి లోకప్రతీతులను నిర్ధారణము [illegible] నవ్వవాఁడు. ఇది యాతనిలోపమే కాదు. [illegible] లేని పామరులే గాక పండితులుఁ గూడ యీ దోష [illegible] [illegible]

నదే. బాలసరస్వతితనటీకయం వ్రాసిన పీఠికలో భీమకవి గాని సారంగధరుని గాని, సిద్ధుని గాని యెవ్వరిని స్మరింపలేదు. అతఁడు చెప్పిన దానిలో నమానుషచర్య యేమియును లేదు. మతంగగిరిపైకి దాఁబోయినప్పుడు శివయోగి యను వాఁడు ఆంధ్రశబ్దచింతామణి వక్కాణి ప్రతిని సంపాదించిన దానిం దనకిచ్చెననియు, పెక్కుసంవత్సరము లంతర్భూతమైయున్నయది, తన యనన్యపుణ్యసముదగ్రతఁ జేసి తనకు నాఁ చిరరకవుల కివ్వరికిని దాని నీయక టీకఁ గావింపుమని తనకే యిచ్చి తనకే కీర్తి రావలెనని యోచించిన శివయోగి కోవపాలితవిమానాత్మ డేయనియుఁ నందుచేఁ దానిని తెనిఁగించెననియుఁ జెప్పికొనియున్నాఁడు ఈవాక్యములం దున్నవో లేవో యని పీఠికలింగముగారు సందేహించినారు. తాము ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారము నందలి తాటియాకుల ప్రతిని పురాణము వాసుగ్రీవశాస్త్రులవారు వ్రాయించిన ప్రతిని, "వాచామాంధ్రమయీనాం యః ప్రవక్తా ప్రథమోభవత్, ఆచార్యంతం కవీంద్రాణాం, వందే వాగనుశాసనమ్" అను శ్లోకము నుదాహరించియుండుటచేత పూర్వము పీఠికలింగము గ్రంథాలయము చేసులోనుండినప్రస్తుతపు గౌతమీ గ్రంథాలయమందలి ప్రతిని, ఈమూఁడింటిని మాత్రమే చూచినట్లు కానఁబడుచున్నది. వానిలో దేనియందును మల్లాది సూర్యనారాయణశాస్త్రులుగారు సంపాదించిన ప్రతిలోని పీఠిక లేకుండుట సత్యమే. కానియా పీఠికలో నూహియున్న బాలసరస్వతీయమును మఱిచెకపోలేదు. పిఠాపురములోని 'పరిశోధకమండలి' తాళపత్రగ్రంథాలయమున రెం డాంధ్రశబ్దచింతామణి ప్రతులున్నవి. ఆ రెంటియందును నీపీఠిక యున్నది—పరిమళ్ళత్రికలో ప్రకటితమయిన పీఠికలో 'ఘనుఁ, తెలుఁగు వ్యాకరణంబు నా కొసఁగె శ్రీతిం చేఁ గావింపుమని చలసిద్ధుండు' అని యుండుటచేతను 'తెలుఁగు' అనుదానిలోని 'గు' గురువు కాకపోవుటచేతను, ఇట్టిప్రయోగము బాలసరస్వతి మతము కాకపోవుటచేతను [illegible] గాఁతివాదము. కాని పిఠాపురప్రతులందొకదానిలోఁ 'తెలుఁగన్ వ్యాకరణంబు' అని పాఠమున్నది. ఇది గాక యూపీఠిక నేఁడు పుట్టినది కాదని చెప్పుటకు మఱొక బలవత్తరమగు సాక్ష్యమున్నది. అవ్యయార్థములకుదాహరణము నిచ్చు నహోబలపతి "వాగీ వాణీ" యని యొక ప్రయోగము నిచ్చియున్నాఁడు. ఇది ప్రస్తుతపీఠికలోని "ఏమిమహాద్భుతం బది వాగీవాణి! యొక్కఁడె యాంధ్రశబ్దచింతామణి పక్కిఁ? యొక్కఁడిప లింగవంబు? యనాగాది సంభవుఁడై మునిచన్ననన్నయ మహాకవి యెవ్వఁడు? సిద్ధుఁ డెవ్వఁడా, హేమపుణ్య పుణ్యసముదగ్రతఁ జేసితిఁ గాదె యిట్టియున్" అను పద్యములోని దనీ మనస్సునకు గోచరింపక పోదు. కావున పీఠికనిపయమై సంశయింపఁబని లేదు. విద్యానగరికి సమీపమందలి మతంగగిరి ప్రాంతములకు ఆంధ్రశబ్దచింతామణివ్యాఖ్యానింపఁ బోయియుండవచ్చును. లోకసంచారము చేయుచుండిన శివయోగి యొక ప్రతిని సంపాదించి బాలసరస్వతికీయుండవచ్చును.

బాలసరస్వతీయము భావ్యప్రసంగమునకు ప్రాసంగికముగా వచ్చినది. ఇది యప్రస్తుతమే యైనను బాలసరస్వతి నాఁటికి ప్రాంతములవాఁ డాంధ్రశబ్దచింతామణి యునికి తెలిసినదనుట సమర్థించుచున్నది. బాలసరస్వతి స్వాభావికముగా వ్రాసిన వ్రాత యాప్రాంతముల వాఁడే యనుటప్పటికిని, తాను చెన్నయూరు సాంధ్రశబ్దచింతామణిని చూచినవాఁడనుటచే, నద్భుతము లందగించినది. పెక్కుసంవత్సరము లది యంతర్భూతమైయుండుట కాతఁడు కారణమునా నిరూపింపఁదలంచి శివకవి వృత్తాంతమును దెచ్చిపెట్టినాఁడు. శివకవి యాంధ్రశబ్దచింతామణి సహించెనన్న ప్రతీతియాతని కాలమునుండి యుండవచ్చును. కాల మెట్టిదైనఁ గాలదృష్టి మాంద్యమునొందుచుండును. సరియైన కాలము తెలియనప్పు డొక పురుషుని తన కాలమునుండి తీసివేసి మఱియొక కాలమునఁ బెట్టి యాకాలపువారితో సంబంధము గల్పించుట లోకములో మన మనుదినమును చూచుచున్నదే. [illegible]

మనుష్యులును, వారివారికి తోచిన రాఁబడి లోకప్రతీతి యను నాటకరంగమునఁ దమ వృత్తములఁ బ్రదర్శించుచుండును. స్వాభావిక గుణముల మాఱుపతలుగాఁ బరిణమించుచుండును. నిజమైన వృత్తాంతము మట్టుపెట్టఁబడుచుండును. రామరాజభూషణుని పెద్దన్నను కలిపి కృష్ణరాయల యాస్థానమునఁ బెట్టిన లోకప్రతీతియేఁ గదా. ఇతర ప్రమాణము లేనప్పుడు చారిత్రకదృష్టి సంపాదించుటకు జనుల యందుత్సాహము లేనప్పుడు లోకప్రతీతియే నమ్మకములకు బుట్టించుచును పోవుచునుండును. అప్పకవియు నీప్రతీతికి లోనయియే బాలసరస్వతి వ్రాతను మొదలు పెట్టెనో యనునట్లు చరిత్రలో లేని శారంగధరుని, 11వ శతాబ్దపు నన్నయను, 12వ శతాబ్దపునాఁడో 14వ శతాబ్దపు వాఁడో యగు భీమకవిని నొకచోటఁ జేర్చుట యొక వింత కాదు. అహోబలుఁడీ ప్రతీతికి మఱింత కల్పించినాఁడు. శివయోగియను వాఁడు తనకు గ్రంథము నిచ్చెనని బాలసరస్వతి చెప్పగా, అప్పకవి దాని నాయోగి శారంగధరుని యొద్దనుండి సంపాదించెనని చెప్పినాఁడు; అహోబలుఁడా శారంగధరునిఁ గూర్చి "సత్కృతః పాణిపాదేన రహితో జరిపోయువా" యని గూర్చిన యొక విశేషణము తగిలించి శారంగధరునిఁ గూర్చిన లోకములోని కథను మఱియొక దాని తగిలించినాఁడు. శారంగధరుఁడు సిద్ధుని కిచ్చెనని అప్పకవి చెప్పఁగా నహోబలుఁడు శారంగధరుఁడే సిద్ధుఁడైయుండవచ్చు స్వయముగా బాలసరస్వతికి గ్రంథము నిచ్చెనని కథను పెంచినాఁడు. బాలసరస్వతి చెప్పిన శివయోగి అప్పకవ్యహోబలపండితుల నోట మత్స్యేంద్రుఁడును సిద్ధుఁడు నయినాఁడు. ఈరీతిగా ప్రతీతియందు గాథను గాథ యంటికొనుచు నమ్ముచుండుట సహజమే. ఈసందర్భమున నీపు వ్రాసిన "శాకాకుమారుఁడు శాంతులను ప్రక్కకొనినాఁడు"ను ప్రతీతితత్త్వమును బోధించు కథ జ్ఞప్తికి వచ్చుచున్నది. ఇదిగాక చరిత్రదృష్టిలేని జనసామాన్యమునకు కాలదృష్టియు [illegible] సంగతమే. చరిత్ర పురాతన మగుచుండు కొలఁదిని జరిగిన విషయములు మఱింత వెనుకకు జరిగిపోవుచుండును. రాముఁడు త్రేతాయుగములోనివాఁడని, కృష్ణుఁడు ద్వాపరములోనివాఁడని, పోయి తిరిగి రామమూర్తియగు హనుమంతుఁడు భీమునితో సంభాషించుట మొదలగు పురాణ స్థలములగు వాక్యములకు హేతు వీ కాలదృష్టినిగూర్చిన లోపమే. అట్లే బాలసరస్వతి కేఁ గాక, అప్పకవ్యహోబలులకుఁ గూడ నన్నయ 'యుగాదిసంభవుఁ డైనాఁడు, ఇట్లే మన్మథసంవత్సరమున గ్రంథము వ్రాసిన యప్పకవి కంటెఁ బూర్వము సుమారు 48 సం॥రములై గతింపఁబోయిన కీలకసము మొన్నటి కీలకసమ' యైనది. అందుచేత వారి దోషము లెంతమాత్రమును గాదు. లోకములోని ప్రతీతినిమాత్రము వారు గ్రంథస్థముచేసినారు(Insert)వారిదృష్టివారి ప్రతీతిననుసరించి నన్నయనామమున నాంధ్రశబ్దచింతామణి నన్నయకృతము కాదని చెప్పుటకు వీలులేదు.

పంతులవారి కాఱవ యాక్షేపము:--"నన్నయ చింతామణిని రచించిన నాటినుండి సరస్వతికాలమువఱకు నడగా సుమారు 250 సం॥రముల వఱకును నా గ్రంథము మఱుఁగుపడియుండి హఠాత్తుగా సరస్వతికి దొరికెననుమాట నమ్మఁదగినది కాదు" అని పంతులవా రాంధ్రశబ్దచింతామణియందు స్వల్ప విషయములు మాత్రమే చెప్పఁబడినవని చెప్పియేయున్నారు. అట్టి వ్యాకరణము బహు వ్యాప్తినొందుట సంభవింపదు. అది బహుశః గోదావరీజిల్లాను చాల కాలము వఱకును దాటి యుండక పోవచ్చును. ఇక పూర్వ వాక్షికులు దాని యందున్న తలంపకుండుటకు దాని యప్రాధాన్యతయే కారణమైయుండును. పంతులవా రుదాహరించిన వైయాకరణులలో కేతన తిక్కనార్యుఁడు, తాతంభట్టును..............., ముద్దరాజు రామన్నయును విజయనగర ప్రాంతములవారు కావున వీరందఱును గోదావరీమండలమువారు దూరస్థులు అయి యున్నారు. చింతామణిని ప్రసిద్ధతలోనికి తొలుత తీసికొని వచ్చినాఁడు బాలసరస్వతి. బాలసరస్వతీటీక వ్రాసివచ్చిన పిదప దానికి గౌరవము వచ్చినది. ఇతరగ్రంథ మున్నతో

యట్లు కాదు. అది ప్రసిద్ధమగు గ్రంథము. అని వ్యాఖ్యానించుటకు వీలున్నది. భారతికర్తృత్వము గూర్చిన ప్రతులు కూడ మనకు దెలిపియున్నారు. దాని నెవ్వరు వ్రాసినను నది వ్యాప్తి జెందుటకు తగిన గ్రంథము. చింతామణి యట్లు కాదు. కావున నీయాక్షేపము కూడ సరియైనది కాదు.

ఇక మఱియొక యాక్షేపము—"బాలసరస్వతికి మొదటిప్రతి దొరికినచో పాఠభేదములతో నప్పకవికెట్లు మఱియొకటి దొరికియుండును? ఇట నేదో కృత్రిమ మున్నది" యని ఆంధ్రశబ్దచింతామణి నన్నయ రచింపలేదు. అను సిద్ధాంతముతోఁ బ్రారంభించిన పంతులవారికీ వ్రాత ప్రమాణముగాఁ దోచెనేమో కాని యీవ్రాతయే వారికి విరుద్ధస్థితి పఱచుచున్నది. చూడుఁడు. లోకమున నొక గ్రంథము విస్తారముగా వ్యాప్తిలో నుండినఁగాని పాఠభేదము లుత్పత్తిల్లవు. బాలసరస్వతికి దొఱకినది శిథిలమగుటవలన సంగ్రాహ్యమైనది. అప్పకవికి దొరకినది 46 సం॥రముల తరువాత మతంగగిరిమీది యొక బ్రాహ్మణుఁ డిచ్చినది. అహోబలపండితునికి దొరకినది దీనిని గాక బాలసరస్వతి స్వహస్తముతో వ్రాసికొనిన మఱియొక ప్రతి. అప్పకవి యహోబలపండితు లిద్దఱును బాలసరస్వతిగ్రంథమునే యాధారముచేసికొని వ్రాసిరని చెప్పియున్నారు. అప్పకవి "ఏతదాది బాలసరస్వతి సకలభాషాకవిమహోపాధ్యాయ ప్రణీతాంధ్రవ్యాఖ్యాగ్రంథం బాధారంబుగా రచియింపంబడె" యనియును అహోబలుఁడు "మయా వ్రాయస్వహస్తాత్ పుస్తకం పరిష్క్రియతే" యనియును వ్రాయుటఁ బట్టి మీఁద నహోబలుని కాలమునకు సరస్వతి వ్రాసిన టీకతోడి ప్రతులు పెక్కులు పుట్టినట్లు తోఁచుచున్నది. ఆంధ్రశబ్దచింతామణిలో నిట్లనేక పాఠము లుండియుండును. దాని నశేషము బాలసరస్వతి టీక ననుసరించి యుండవలెను. అట్లయినచో బాలసరస్వతి భావ్యముల క్రిందనే పరిగణింపఁబడియుండును. ఇక నీ పాఠభేదములు పాఠాంతరములుగా నవి [illegible]

శ్లోకములకు శ్లోకములే యితరులు రచించినవి యనవి. శ్లోకములు తిరుగ స్థానములలో చెప్పఁ యుత్తరస్థానములఁ జేరినవి. ఒక శ్లోకములోని పాదములు మఱియొక శ్లోకములోని కెక్కిపోయినవి. ప్రక్షిప్తములు శ్లోకములలోనికి చేరినవి. అప్పకవి తన ప్రతిలో 82 ఆర్య లున్నవని చెప్పినాఁడు, ఏఁబది తొమ్మిదింటికి మాత్రమే వ్యాఖ్యానముచేసినాఁడు. ౫౧-49లో కృతిని గూర్చిన శ్లోకములు కొన్నియు, గ్రంథసమాప్తిసూచకములైన శ్లోకములు కొన్నియుఁ జేరినవి. ఇక నహోబలుఁడు అప్పకవి పుస్తకమందు 82 ఆర్య లున్నవనియుఁ, దన ప్రతియందు 88 ఉన్నవనియు చెప్పినాఁడు. అహోబలపండితీయమునఁ జూడఁగా నందు 89½ ఆర్య లున్నవి. వీనిపై 1½ శ్లోకములను తరువాతివా రహోబలపండితీయమునఁ గలిపిరని చెప్పుటకును వీలులేదు. 89½ శ్లోకములకును అహోబలుఁడు వ్యాఖ్య వ్రాసియేయున్నాఁడు. ఈ యహోబలుఁడే బాలసరస్వతి ప్రతిలో "శాస్త్రం మహాపౌరుషమాద్యం ప్రాయః నిత్యప్రయోగలక్ష్యైకరతే। దృశ్యమతస్థపిగమ్య యద్‌జ్ఞాత్వా శబ్దః ప్రయుక్తో ఽర్థసహః" అను శ్లోకమున్నదని యుదాహరించినాఁడు. ఇదిగాక అథర్వణకారిక లని ముద్రింపఁబడి వానిలో సాధారణముగా నా కారికలు వ్రాయఁబడినఫలితమున్నను వతిక్రమించి యాంధ్రశబ్దచింతామణిలోని యార్యల వంటి యార్యలు కొన్ని కాన్పించుచున్నవి. ఈ ముద్రింపఁబడిన కారికలు అహోబలపండితీయములో అహోబలుఁ డుదాహరించినవే. అవి ముద్రించినవారు దండి రచించిన 'కావ్యాదర్శము' మొదలగు కారిక గ్రంథములలోని శ్లోకములను కారికలతోఁ బాటు గుదిగ్రుచ్చి ముద్రించియున్నారు. ముద్రింపఁబడిన కారికలలోని యార్య లెన్ని యాంధ్రశబ్దచింతామణిలోనివే కేవలా తెలియదు. ఏది యెట్లున్నను ఆంధ్రశబ్దచింతామణి ప్రతులు కాలమున ననేకములై బహులు వ్యాపించినట్లు నిశ్చయము. బాలసరస్వతి యాంధ్రశబ్దమును ప్రాతప్రతులలోనికి దెచ్చి నాటి నుండియు [illegible]

లోపేక ప్రసిద్ధముగా పైకి తీసియుండును. అ ముద్రణ యప్పటినుండి గూడ పాంసర వ్యాతిశయమును పేర్చి, తప్పు లేక పడియున్న చింతామణికి ప్రాశస్త్యము వచ్చినది.

మఱియొక యాక్షేపము:— అప్పకవి తన గ్రంథమునందు 'బాల్యాదర్వణాచార్య మతాత్' అనియు, 'హేమోక్తేః' అనియు నుండుటవలనను, అథర్వణా చార్యుడును హేమచంద్రుడును నన్నయకు తరువాతివారగుటను నన్నయ చింతామణిని రచించుట సంభవింపదు అని ఈయాక్షేపము. లోకప్ప యప్పకవి గ్రంథమందే యున్నదిగాని నేను చూచిన పలుకు మఱియే ప్రతియందును గానరావు. 'బాల్యాదర్వణాచార్య మతాత్' అనుపాఠమును ముద్రాపకులు గ్రంథము నుండి తొలగించిరని పంతులుగారు చెప్పుట సాహసము. అప్పకవి గ్రంథములయందు తప్ప మఱియెందును నీపాఠములు లేకుండుట వాస్తవము. ఇదిగాక యథర్వణుడు నన్నయకు పూర్వుడు కాడన్న చెప్పుటకు ప్రబలకారణము లెవ్వియు శాసనములు గానరావు. బర్నెలుగారు లిపినిబట్టి యథర్వణుని కాలమును నిశ్చయించుట సాహసము. ప్రాచీనలిపిని బట్టి కాలమును నిర్ణయించుట యతిముఖ్యమని పాశ్చాత్యవిద్వాంసులందరు గాని, ఒక్క లిపినిబట్టియే సిద్ధాంతమును జేయుట మంచిది కాదని నాయభిప్రాయము. ఇదిగాక వీరైనను అథర్వణుని కాలపు లిపిని చూచిరేమో. అథర్వణ కారికలలోని లిపిని గూర్చిన కొన్ని శ్లోకములలో 'అ' కార 'గ' కారములకు కొంతపోలిక సూచింపబడినదని యూహచేసి కొని యతిసాహసముగా నథర్వణుని కాలమును నిర్ణయించినారు. ఇట్టి పొరపాటు శాస్త్రజ్ఞులకు తగినది కాదు. ఒక్క శ్లోకమును గూర్చిన తన యూహను బట్టియే కాలమును నిర్ణయింపగూడదు. ఇంక ఈపాఠము లప్పకవి పుస్తకమునందెక్కుటకు కారణమేమయియుండును? మనకు తెలియదు. ఒకవేళ అప్పకవికి సంపూర్ణ గ్రంథమొకటి దొరకకయుండును. దానియందలి యా శ్లోకముల సందర్భముల ననుసరించి తానే కొన్ని శ్లోకములను పూరించియుండవచ్చును. అథర్వణాచార్యుడును, హేమచంద్రుడును తనకు తెలియుటచేతను చింతామణి యభిప్రాయమును వారి యే గ్రంథములందేని పరిశీలించి కొన్ని శ్లోకములలో చేర్చియుండవచ్చును.

పైని చెప్పినదంతయు నప్రత్యక్షసాక్ష్యము. అనగా గ్రంథముతో సంబంధించిన సాక్ష్యము కాదు. అనగా కేవలము నూహలతో సంబంధించినది; పై సందర్భము లన్నియు ప్రతిబంధకములుగా నుండుటచేత నాకపిరాయము నమ్మదగినది కాదు అని చెప్పుట. దీనికే యింగ్లీషులో (Negative evidence) అందురు. ప్రత్యక్షసాక్ష్య మనగా గ్రంథమునందలి విషయము లిట్లున్నవి, కావున దీని తత్త్వ మిది యని చెప్పుట. దీనికింగ్లీషులో (Positive evidence) అందురు. అంతస్సాక్ష్యము (Internal evidence) అనునది ప్రత్యక్షసాక్ష్యములోనొక భాగము. వీరేశలింగము గారు తమ యప్రత్యక్షప్రమాణముల నేకీకరించి యంతస్సాక్ష్యమును గూడ కొంత వివరించినారు. ఇది వారి వాదమునకంతటికిని ముఖ్యమయినది. ఇది బలమయినదయినచో నప్రత్యక్షసాక్ష్యమంతయు వాదమును ద్విగుణముగా బలపఱచును. లేకున్నచో అదియంతయు పెనుపుట్టినట్టి మట్టికోటవలెనే క్రుంగిపోవును. కేవలమును నప్రత్యక్ష సాక్ష్య మెందుకును పనికిరాదు. కావున నంతస్సాక్ష్యమని వారు నిరూపించిన దాని నొకింత విమర్శింపవలసియున్నది.

1. "నిత్యం పదు స్త్రిషు పురుషక్రియాస్వేతః"— ఈసూత్రమువలన ప్రథమమధ్యమపురుష క్రియల యిత్తునకు సంధి నిత్యమని తేలుచున్నది. భారత ప్రయోగములందు "అంతఁగాందదరక్షక హాస్యంబు చేసెరి యనిపేరెమిగో సెడసిరి కొంచెము" ఇత్యాది ప్రయోగములు పురుషక్రియలపై వైకల్పిక సంధి కాన్పించుచున్నది. కావున నీసూత్రము నన్నయ రచించినది కాదు.

దీనికి సమాధానము వ్రాయబూనెదే యిచ్చినాడను. ఈయాక్షేపము పంతులుగారు చేసినదే కాదు. మొదటినుండియు నున్నదే. అహోబలుడు

ప్రథమపురుష క్రియలను కిమాదిగణములో చేర్చి, యీసూత్రము మిక్కిలి మధ్యమపురుష క్రియలకే వర్తించునని నిర్ణయించి యున్నాఁడు. కిమాదిగణమునకు నైకల్పికసంధి గాక, సంధిలోపమే యని నావాదము నిఁక ముందు ప్రతిపాదించుచున్నాను. కావున సహోదరుని వ్రాత నాకు ప్రమాణము కాదు. అయినను దీనికి కుత్సార్థప్రకాశికాకారులు అతిసమర్థముగ వ్యాఖ్య వ్రాసియేయున్నారు. సూత్రరచన యందొక యించుక త్రుటియైనను కూడివచ్చిన యెడల వైయాకరణులు సుపూర్తిజనము నందువలెఁ సంతోషింతురనియు, శబ్దశాసనులు 'ఉత్తమపురుష క్రియాసు' అనుదానియందు 'ఉత్తమ' శబ్దమువలననే యుత్తమపురుషబోధకమగుచుండఁగా 'పురుష' యను మఱియొక పదమును నిరర్థకముగా జేసియుండరనియు, 'పురుష' శబ్దమునకు వ్యాకరణమున ప్రథమపురుషయని సాంకేతికమనియుఁ జెప్పి, 'అనుత్తమపురుష క్రియాసు' అనుటవలన కేవలము మధ్యమపురుషక్రియలకే నిత్యసంధినీసూత్రము ప్రతిపాదించుచున్నదనియు వీరు వ్రాసిన వ్రాత మిక్కిలి సమంజసముగా నుండుటచేత నీవిషయమై చర్చింపనక్కఱలేదు.

2. "వసతి రనుబంధక స్స్వార్థత్రలబద్ధో వివక్షితస్తత్ర" అను సూత్రమువలన వర్తమానార్థమునఁ గ్రియలకు 'వస' ధాత్వర్థబోధకమగుచు న్నానుబంధమగునని సూత్రము చెప్పుచుండఁగా భూతమును చెప్పుటను వర్తమానమునను న్నానుబంధము కానరాదు. కావున నన్నయ చింతామణిని రచింపలేదు.

పంతులవారి వాక్యార్థములను భారతమునఁ గాంచి విమర్శింపక వ్రాసిరి. ఈ న్నానుబంధముతో భారతమున చాల ప్రయోగములున్నవి. తత్త్వము నాలోచింపఁగా న్నానుబంధమే సామాన్యవిధియని యును, పంతులుగారు చెప్పిన 'పలికెదను' 'వచ్చెదను' 'చేసెదెన్' 'అయ్యెదుక్' అను మొదలగు రూపములు లపవాదములనియుఁ గ్రహింపవలెను. వర్తమానమున న్నానుబంధమునకు పెక్కు లుదాహరణములు లుండుటచేఁ గొన్నిటినే యిచట చూపుచున్నాను.

"పాంచాలపతికిఁ గృష్ణయనఁగఁబంకజాక్షి యొక్కతి పుట్టినది కాంతినిత్యనవయౌవనము పెరుగుచున్నవాఁడు వాఁడు"

అది vii. 35

"ఇత్తిరుకాళవినుత కేరకున్న వాఁడు ప్రీనింపుదించి"

అది ii. 73

"సంతానంబు వడయుచు నొల్లకున్న వాఁడు" అది ii. 140

"తపము సేయుచున్న యట్టువలెక కున్న వాఁడు"

అది iv. 261

"మల్లయుద్ధంబు సేయుచు నల్లవోటు సన్న వాఁడు మానుచుఁడు" అది vi. 211

"సంతానంబువడయు నేరకున్న వాఁడను" అది iv 231

"ఏలొకో యిప్పుడు సైరంధ్రి యేడ్చు చున్న యది"

అర ii. 145

"అకరినామకంబునతి దారుణక్రియ నేర్చుచున్న యది మహోదరుండ" అర i. 139

"అతి నిర్మలంబై యొప్పుచున్న యది" అది ii 80

"మహర్షి గణసేవితంబునునై యొప్పుచున్న యది"

అర i 201

"తన పతివ్రతాగుణంబున నొప్పుచున్న యది" అర ii. 141

"నాహృదయంబు కరంబు హృద్యంబగుచున్న యది"

సభా i. 168

"నాహృదయంబు ముదితంబగుచున్న యది" అర ii. 185

"నాయేసిన... నారాచంబులు... నిష్ఫలంబులగుచున్న యది" అర i. 313

"అంతఃస్తాపంబున నెంతయు సంతప్తులగుచున్న వారు"

అర i. 262

"తలఁగ నొల్లకలుఁగిచ్చుచున్న వాఁడు" అది vi. 290

"సకలసంకల్ప సిద్ధికరంబై కల్పద్రుమంబు ననుకరించుచున్న యది" సభా i. 270

"నీయభ్యుదయంబభినందించుచున్న వాఁడు" సభా i. 270

ఇట్టి సమాపక క్రియలయందే గాక వర్తమానార్థ క్రియావిశేషణములన్నియు న్నానుబంధముతోనే కాన్పించుచుండుటచే పంతులవారి వాదమున కవకాశము లేకపోవుచున్నది. (సశేషము)

రాణాప్రతాప్

[వేమరాజు వేంకటరావుగారు]

సీ. తనయశోమహిమ స్వా-తంత్ర్య లక్ష్మీనివా స
పరిణత పరార్ఘ్య-సఖ్యమంబు,
తన జాను మంత్రంబు-ఘనరాజపుత్ర భ
హోద్రేక సంహార-మంత్రమంబు,
తన భుజావిక్రమం-బనతారిదుర్మ్లేచ్ఛ
సంహార వజ్రతే-జాకరంబు,
తన శౌర్యపారంబు-ధర్మరక్షాప్రవీణా
నంతుకరచక్ర-సాధికంబు,
గాగ వెలసిన మేవాడు నాగభూమ!
అధికతర తేజ! జోహారు-లందికొనుము!
భరతమూర్తికి నెనోక్ర-భక్తవధిప!
చిరయశోవంశ సమ్భావ! శ్రీప్రతాప!!

మ. పరమన్ భారతసార్వభౌమ విపులై
శ్వర్యార్థ బాహాబల
స్ఫురదాగ్నేయకతప్తు లాక్రతతి వ
స్తోకంబుగా జొచ్చి, దు
ర్భరంగావింప సహించి తద్యఖిల సా
మ్రాజ్యంబు; కార్యంబు దు
స్తర మైనన్ నిజరక్తపాతమున స్వా
తంత్ర్యంబు గాపాడితే?

సీ. గురుబల మ్లేచ్ఛాళి-కుంభిని నిండగా
తానొక్కడే వారి-దరుమఁజాలు!
సర్వపురగ్రామ-మారణ్యమైనను,
పర్వతభూమి కే-ప్రతిభ చేలు!
ప్రతిశిలాఖండము-ప్రవహించు నెత్తు
రుటఁ గడగి, యాత్మీయనిష్కర్ష చేలు!
సర్వనాశంబైన-శత్రువు కెదిరించి,
తాలనాటి స్వాతంత్ర్య మేలు!
అర్థసైన్య దుర్గ మంత మునొందిన,
మిత్రజనభటాళి-శత్రులైన
శ్రీప్రతాపసింగు శీర్షంబువంచడు,
ఢిల్లి 'పాదుషా' ల బర్గెములకు!!

మ. పరహిందూ ధర సర్వరాజ్య నృపతి
వ్యాఘ్రాస్త్ర కన్యస్త ర
త్నకమాభాసిత పాదభాగుఁడగు పా
ద్షా, మ్లేచ్ఛభూజాని 'యు
క్బరు' వశ్యంబున హస్తగతం గొనెడి మీ
భద్రప్రతాపంబునన్
"సరి, మేల్మేలు" నుమన్, మహాత్మకతను నీ
శౌర్యంబు వార్యంబుగన్.

సీ. అల మహాత్మను ఘోర-నవతారమెదిరించు,
చవ్హాణు పృథ్వీశు-శౌర్యదీప్తి!
మ్లేచ్ఛసింహంబుల-మేలిమిఁ జెవకిన,
హమీరుసింహుని-యాత్మరూపు!
మొంగలాయి వీరుల-ధగతునిల్చినయట్టి,
స్థిరమూర్తి సంగ్రామ-సింహుపౌత్రి!
అష్టకష్టములోర్చి-స్పష్ట ఘనతుఁ బాటు,
"బప్ప" నృపాలుర-వంశభూష!
నరగణంబులు మిమ్ముల నమ్మినారు!
క్షత్రియాధము లెల్లరు-జంకినారు
ధరణి స్వాతంత్ర్య గతులఁ-దనరినారు!
సుయశరాజ్యప్రహర్షులఁ జూచినారు.

రూపక సర్వస్వము

1 [భమిడిపాటి సూర్యనారాయణశాస్త్రిగారు]

2 [నోరిభాష్యం సుబ్రహ్మణ్యశాస్త్రిగారు]

(గతసంచికానుబంధము)

వైదేశిక నాటకములు

ఆంగ్లేయరూపక స్వరూప స్వభావాదులను గూర్చి కొంత ప్రసంగింతము. ఆంగ్లేయలాక్షణిక మతానుసారము కవినాటక నిర్మాణ కౌశలము ప్రదర్శనార్హమగు భావరూపము నాధారముగ గొని కథాసంవిధానమును గూర్చుటయే యని యొప్పుచున్నది. పురాణగాథలను గాని, చరిత్రాంశముల గాని, కల్పితగాథలను గాని ప్రదర్శనార్హము లగునటుల పరిణామమును గావించి నాటకానుకూలముగ నితివృత్తసృష్టి గావింపవలెను. కథను నాటకయోగ్యముగ కల్పించుట యందే కవి పరిశ్రమయందలి ప్రయాసమును, చమత్కారమును నిమిడియుండును. ప్రయోగార్హతయు, నేకవద్భావమును ననునవి సకలనాటక సామాన్యగుణములు. ప్రయోగార్హత యన నేకాంతకార్యపర్యవసానము గల యనేక కార్యముల కూడిక. అయ్యది కార్యపరంపర ప్రవాహమందలి తరంగమాలికల వంటిది. కాని వివిధ కార్యములును నేక పర్యవసానము కలుగునటుల గూర్చుటయందే నాటకరచన కాధారభూతమగు భావమంతయు నిమిడియుండును. నాటకమందలి భాగము లన్నియు నొక పెద్దనది యుపనదులవలెను, శృంఖలమందలి గొలుసులవలెను నుండవలెను. వీనినే భారతీయలాక్షణికులం గాంగీభావమని దెలిపియుండిరి. అయ్యవి కార్యకారణ పరంపరగ నుండవలెను. విషాదాంత నాటకముల యందును, సుఖాంతరూపకములయందును గూడ నీనియమమును కఠిన పాటించవలెను. ప్రయోగైక్యతకు విషయైక్యత యుండవలెనను నూతన సిద్ధాంతము. కథ యొక్క ఐక్యతకవాంతర కథాకల్పన మాటంకము కలుగజేయదు. అవాంతర గాథ లంగములుగ నుండవలెను. షేక్స్పియరు మహాకవియొక్క ప్రఖ్యాతియంతయు నీయవాంతర కథాకల్పనావైచిత్ర్యవలననే సాధ్యమాన ప్రతిభావ్యాప్తి నగుచున్నది. ఇటీవలాంగ్లేయ నాటకకవులనేకులు ప్రయత్నములు జేసియు వ్యర్థప్రయత్నులైరి. షేక్స్పియరు లోనగువారి నాయకైకత్వముతో ప్రసక్తికొక బహునాయకాయత్తమై యుండినను నాటక ప్రయోగైక్యత చెడ నేరదు. ఇవ్విధముననే స్థలకాలాద్యైక్యతలు లేమి ప్రయోగైక్యతకు భంగము కలుగనేరదు. అవి నాటకైక్యతకు సహకారులగుటయే వాని యుద్దేశము. కాని సాధారణముగ స్థలకాలాదిభేదములు విశేషముగ నుండిన ప్రయోగైక్యత గోచరించుట సులభసాధ్యము కాదు. స్థలకాలాదినియమములు గ్రీకులాక్షణికులు విధించియుండిరి. ఈనియమముల వారేల నిర్మించిరన వారి నాటకవృత్తములను వారిపురాణగాథలనుండి గ్రహించుటచేతను, వారి కనుకూలరంగస్థలములు లేకుండుటచేతను, తత్ప్రసాధన పరికరములు లేమింజేసియు నిట్టి నియమముల విధించిరి. షేక్స్పియరు రచించిన ఒథెల్లో యను నాటకగాథలో కొంతభాగము వెనీసుపురమునను, కొంత సైప్రసుద్వీపమందును జరిగి యుండుటచే స్థలభేదమున్నను నాటకైక్యతకు భంగములేదు. ఈవిషయము లసంఖ్యము లనియె స్పష్టమగుచున్నది. నాటకమునకు ప్రయోగైక్యతయే గాక నాట్యసమగ్రత కూడ యుండవలయును. చరిత్రకారుని కథను గైకొని దాని ప్రయోగార్హముగ నేర్పరచిన కవి కథ సంపూర్ణముగ నుండును గాని మూలకథ సమగ్రము కానేరదు. మూలకథ కవి కలనకే గ్రహింప బడుటచే నాటకవృత్తముగ మారి సమగ్రతవందును చరిత్రము సందేహాస్పదముగ నుండును. మానుషజ్ఞాన మసమగ్రముగా నొకావిశేషము ఎవ్వట్టి యసమగ్రత కవకాశముండనేరదు. కవికల్పితగాథల కార్యకారణములును విచారములగుటచే నట సందేహావకాశముండ బనిలేదు. నాట్యనిర్మాణ సంపూర్ణతకు తృప్తి, స్పష్టి, యథార్థ్యము, ఫలితములు, అంతము ననునవి

ముఖ్యలక్షణములు. వీని శీఘ్రాభాస్వాది విషయము లను గూర్చి సర్వసమ్మతమగు సిద్ధాంతము లేదు. ఈవిషయమున నూతన పాశ్చాత్యకవులు నిరంకుశ ముగా నున్నారు. వారికి ఏమియును బంధ న్యాయమే మూర్ఖత్వముగ నున్నది. ఆ నిరసనమునకు మొదలు లేదు

ప్రస్తావనాంగ్లేయ నాటకములకు ముఖ్యాంగ ములైయుండు (Prologue) భరతవాక్యం (Epilogue) అను రెండును నాటకాంగము లు కావు. కాని ప్రస్తావనయు నాటకదీక్షలో నాంద యు భారతీయ లాక్షణికులు మిగుల చక్కగ గ్రహించియుండిరని పాశ్చాత్య పండితాభిప్రాయ మై యున్నది. ప్రయోగ విషయమై సంపూర్ణముగ నుండుటయు గాక సహజముగ దోపకపోవును. దేవ తాస్తిశాపాదుల ప్రవేశ మంగీకృతము. సహజముగ దోచుట పాత్రానుకూలవేషము. వేషమున కుచిత మగు భాష, భాషానుకూల ప్రశస్తము మొదలగు వాని వలన గలుగును. శీలప్రకాశత (Characterization) విషయమున పాశ్చాత్యరూపకములు మిగు ల ప్రసిద్ధిగాంచియున్నవి. దీనికి హేతువు మా నవస్వభావగ్రహణ మెక్కువగ గలిగియుండుట యే. సంస్కృతమున భారతీయ లాక్షణికులు చాల యసమగ్రముగ చెప్పియున్నారు కాని వారు తెలిసిన కొన్ని నియమములు మాత్రము మితిమీరి నిబద్ధమును గావించియున్నారు. ఆధారమగు మానవస్వభావము విశే షముగ నున్నదని పరిహాసముగ పశ్చిమాయా ములు దెప్పియుండిరి. వారు తెలిపిన యప్పటి నామములపై యమిలిచిత్రప్రదర్శనము గావించినట్లుండు నని పరిహాసముగా పాశ్చాత్య పక్షపాతులు పలి యుండిరి. అరిస్టాటిలు కూడ శీలప్రకాశతను గూ ర్చి మిగుల స్వల్పముగ తెలిపి యుండెను. దీనికి గ్రీసుదేశమున రంగప్రదేశ మస్వల్పమై యసమగ్రము గ నుండుట. ప్రదర్శకులు ప్రేక్షకులకు దూరముగ నుండుటవలన వికటాంగ ముఖావరణములను ధరించి యుండుట స్వరభేదమును మాటలాడుట మొదలగు కార్య ములు తిలకించుటయే కారణమై యున్నది. షేక్స్ పియరుమహాకవి నాటకపాత్రములకు స్వతంత్రవ్యక్తి త్వము గల జీవకళను జీవకళలో నింపి యల ప్రకాశమానప్రసిద్ధి గాంచెను. పాత్రములకు స్వతం త్రవ్యక్తిత్వ మనివార్యము. నాటకకర్తలు సజీవ ముగ నుండవలెను. సజీవస్వభావముగల పాత్రలాకార కారములు రూపములు రంగస్థలముపై ప్రదర్శింపఁబడ వలెను. నాటక ములయందలి పాత్రములకు భావములు ప్రతిబింబము భాషా గ్రాహ్యముగ నుండవలెను. సహజ ప్రతిమా రూపకమునకు ప్రత్యేకవ్యక్తి కలిగి యుండవలెను, నివిధ పాత్రములకు శీలాదులయందు పరస్పర భేదముండ వలెను. ప్రతివ్యక్తియు దాని కనుకూలమగు ప్రవ ర్తనాదికముకు గలిగి యుండవలెను. ఆప్రవర్తనమంత యు వ్యక్తిత్వమునకు ననుసరించి సహజముగ నుండవలెను. ప్రతివ్యక్తియు నిజగుణాదికముచే నా టకకార్యనిర్వాహమున తోడ్పాటుగ నుండవలెను. ఆ యుపకారత సుస్పష్టముగ ప్రకాశింప జేయవలెను. అకారణముగనే కార్యసిద్ధి జరిగియుండి నట్లు గన్పట్టరాదు. ప్రతికార్యము పాత్రల గుణాదిక జనితమని విదితమగుచుండవలెను.

ఆచారాన్యవిషయములు

ఆచారాన్యవహారాదులు దేశకాలోచితములు గను పాత్రోచితములుగను నుండవలెను. శాస్త్రా ర్థములగు నాటకములయందలి విషయమును ముఖ్య ముగ గమనింపవలెను. నాటకభేదములను గూర్చి లాక్షణికులు సమగ్రముగ తెలిపియుండలేదు. భేద ములననుసరించి నాటకములకు నామనిర్దేశము గా వించుట యిచట కష్టసాధ్య మగుచున్నది. నాటక ఫలితమును బట్టి సుఖాంతము లనియు, దుఃఖాం తములనియు, రెండు భేదములు మాత్రము పాశ్చా త్యులచే చెప్పఁబడినవి. (Tragedy&comody) దుఃఖా దాంత నాటకములవలన మనస్సు పరిపక్వమై పవిత్రమగునని అరిస్టాటిలు గ్రీసుపండితులు తెలిపి యున్నారు. మనవారు దాని ధరించియున్న కేవ

ములకంటె దుష్యంతశకుంతలపరిణయ నాటక ప్రదర్శనములయందు గాంచి తన కష్టముల నవలీలగ ననుభవించుటకై హృదయమునకు విశ్వాసము గాంచి సహించగలుగును. అనేక దుఃఖ భాజనులగు మహనీయుల జీవితానుభూతి వహించి వెనుక తన దుఃఖముల విస్మరించి మనోవికసనమును గాంచగలుగును. కనుక, భయానకరసముల కంటె మనోవికసనమును హాస్యరసము అధికతరముగలదే. కావుననే విషాదాంత నాటకములు ప్రాముఖ్యత గాంచియున్నవి. హాస్యరసపోషకములును వానందదాయకములు నగు సుఖాంతర నాటకములు, ప్రహసనములు(Farges) కూడ గలవు. కాని యీవిభజనము సమంజసము కాదు.

అభినయము (Art of Acting) ఇది నాటకాంగము మనకు దీనికి ప్రత్యేక చరిత్రముకలదు. ఇది కళకంటె మరిన్ని ప్రత్యేకించినది గావున శాస్త్రమనియె చెప్పబడుచుండెను. దీని కంగవిక్షేపము(Guesture) అనగా నాకృతి, నటన, ముఖవికాసము, అంగస్ఫురణము, మొదలగునవి గనోచితముగ జూపుటయు యభినయము నాబడు, వాచకాభినయము (Speech) కూడ పరిగణింపఁ బడినది. స్వరోచ్చారణాదులు దీని కవసరములు వేషము (Costume) అనగా పాత్రలకు స్త్రాలంకారాదులతో కూడిన వేషము. రంగ ప్రధానవరి ప్రదర్శనోపకారముగ నున్నది. కాని యివి యంతగ ముఖ్యములు కావు. సహకారమాత్రముగ నున్నవి.

సంస్కృత నాటకములను జూచి పాశ్చాత్యపండితులైనవారి కాభిప్రాయములు

అందు ముఖ్యముగ నుండువానిని గొన్నిటి నిట జూపుచున్నాడను.

(1) శాకుంతల నాటకము కాని బహువిధరూపక భేదములుగ సంస్కృతకలాకౌశికులు గావించిన నాటకవిభాగము నందలి గొన్ని యుదాహరణ మాత్రమునకే వసు ఆధ్యయము గాకుండుట కడు శోచనీయముగ నున్నది. అట్టి రూపకభేదము అందెదినా? లేనా? అని సందేహము కూడ కలుగుచున్నది.

(2) సంస్కృత నాటకములు పాండిత్య ప్రకర్ష ప్రధానములుగను పండిత రంజకములుగను మాత్రమున్నవి.

శ్లో. యద్వేదాధ్యయనం తథోపనిషదాం శాస్త్రేషు దర్శేషు వా-అర్థస్యోక్తి రుదారతా వచసాం యచ్చార్థతో గౌరవమ్-తచ్చేదస్తి తదేవ గమకం పాండిత్యవైదగ్ధ్యయోః. యనియు

శ్లో. యే నామ కేచిదిహ నః ప్రథయంత్యవజ్ఞాం-జానంతి తే కిమపి తాన్ప్రతి నైష యత్నః ఉత్పత్స్యతేస్తి మమ కోపి సమానధర్మా-కాలోహ్యయం నిరవధిర్విపులా చ పృథ్వీ. యనియు భవభూతి మహాకవి వరుఁడు తన మాలతీ మాధవ ప్రకరణమునఁ జెప్పుకొని యున్నాడు

శ్లో. ఆపరితోషాద్విదుషాం న సాధు మన్యే ప్రయోగ విజ్ఞానం-బలవదపి శిక్షితానామాత్మన్యప్రత్యయం చేతః. యని కాళిదాసమహాకవి శేఖరుఁడు తన యభిజ్ఞాన శాకుంతలమున దెలిపియున్నాడు.

శ్లో. శ్రీహర్షో నిపుణః కవిః పరిషదప్యేషా గుణగ్రాహిణీ. యని శ్రీహర్ష కవి సార్వభౌముఁడు తన ప్రియదర్శికా నాటికయందు దెలుపుకొనియుండెను.

శ్లో. పదుక్తిశ్చేత్సరం నిర్మదయతి సుధియో సుధీయః కిమస్య వ్యాఖ్యానామ వ్యాప్రియ సప్రయాసా వాదంభవైః- మనాయోయాన స్తవ్యక్వర వరమణీనాం పిరమణీ-మునా నాణాముంత్రః కరణహరణాం నైపుణ్యతే యని రాజశేఖర కవి బాలరామాయణమును దెలుపుకొని యున్నాడు.

శ్లో. దేవీం వాచముపాసతేహి బహవస్సారంతు సారస్వతం-జానీతే నితరామసౌ గురుకులక్లిష్టో మురారిః కవిః- అబ్ధిర్లంఘిత ఏవ వానర భటైః కింత్వస్య గంభీరతా- మాపాతాళ నిమగ్నపీవర తనుర్జానాతి మంథాచలః యని మురారిభట్టు తన యనర్ఘరాఘవము నందు తెలిపియుండెను. ఇట్టి మహా నాటక కర్తలగ గీర్వాణకవులెల్ల తమ నాటకముల పాండిత్యప్రకర్షకే పండిత రంజకముగ నుండిన [illegible]

ర్తులు గాకను సాకేతములతో నాటక ముఖంబుల దెసను ప్రకటించుచుండిరి. అందుచేతనే గీర్వాణనాటక సంఖ్య యింతగా పెంచుచున్నది. నాటకము అతి దీర్ఘములుగ నుండుటయును- మహోన్నత శైలికలిగి యుండుటయును- మితిలేని నీతిబోధకములుగను- కవితా చమత్కృతి కలిగియుండుటవలనను హేతుభూతములై యుండెను.

3. సాధారణముగ గీర్వాణనాటకములు దైవ తోత్సవములయందు ప్రదర్శింపబడుటకు రచింపబడి యున్నవి. వానిని తెల్గులో ప్రయోగములుగ మాత్రము వరుసగా కొందరు వచ్చిరి కాని వానిని మాటలముగల ప్రదర్శించి శాశ్వతముగా గావించి యుంపలేదు.

4. నాటకభాష దాదాపు అంతయు గీర్వాణముగుటచే క్రీ॥ పూ॥ 300 సం॥ రములకు మున్నే సంస్కృతభాష జనసామాన్యము వాడుక నుండి తొలగి యుండుటచేతను- బ్రాహ్మణులకు దక్క యితర జనులకు దానిని గ్రహించు నేర్పు లేకుండెను. అందుచేతనే నాటకమందలి యుత్తమపాత్రలు సంస్కృతమునను నీచపాత్రములు ప్రాకృతభాషయందనగా జనసామాన్యము వాడుకగా మాటలాడు భాషయందును ప్రసంగింపవలసియున్నది. కావున నాటకములో కొంతభాగమైనను జనసామాన్య దుర్గ్రాహ్యముగా నుండెను. ప్రేక్షకులలో తెలియనగినవారు కొందరును తెలియనివారుగ కొందరును నుండిరి. ప్రసిద్ధవృత్తములతో భాషాగ్రహణజ్ఞానము లేకుండినను కథాసందర్భమును స్వల్పస్వల్పముగ దెలిసికొన గలిగిరి. జనదుర్గ్రాహ్య గీర్వాణవాణియందు మన నాటకములు రచింపబడియుండినవి గావుననే మన మంత్రులు జనసామాన్యగ్రాహ్యములుగ నుండుటకై ప్రాకృతపద్ధతులనే గొనుచుండిరని వాయూహ.

5. కావ్యములు కాంతా సమ్మితములై జ్ఞానోపదేశమును గావించి స్వచ్ఛందరంజన మార్గబోధకము అగునట్లు తమ మతము ననుసరించి భారతీయ [illegible]

లుగ గావించియుండిరి. వాని ప్రదర్శించు మూలమున జనవినోదమును గూర్చుచు తన్మూలమున రస ప్రవాహాది జ్ఞానసౌకర్యమును శుద్ధగ్రాహ్యము గావించుటయే వారి ముఖ్యముగ దోచెడి.

6. శాంతరసము ప్రదర్శనార్హముగ నెంచి తమ నాటకములయందు దానిని విడిచిపుచ్చుట యుంతయు సమంజసముగ దోచెడిని.

7. దుఃఖాంత, సుఖాంత, నాటకభేదములను హిందూనాటక కర్తలెరుగరు. బాలుగనటే వారు దుఃఖాంత నాటకములయెడ వైముఖ్యము గావించిరి. నాటకము దుఃఖాంతముగ నుండరాదని గీర్వాణలాక్షణికులు విధించియున్నారు.

8. ప్రసిద్ధ్యైక్యతను హిందూలాక్షణికులు విధించియున్నారు. కాని యీ నియమోల్లంఘనము గూడ యప్పుడప్పుడు గన్పట్టుచున్నది.

9. కాలైక్యతను హిందూలాక్షణికులు పాటించియుండలేదు. సాధారణముగ నొక సంవత్సర కాలమునకు మించినకథ యుండరాదని హైందవపద్ధతి.

10. స్థలైక్యతా నియమమును గూడ లాక్షణికులెరుగరు. తెరలు, (Scenes) లేకుండుట, బాహిరప్రదేశములయందును, విశాల సభా భవనములయందును, నాటకప్రదర్శనము గావించుటయును, దీనికి కారణము. స్థలముయొక్క మార్పు అవసరముండదని తలపబడుచుండును. ప్రేక్షకసముదాయమునకే యల్పపరిమితములగు రంగస్థలములు బహుకాలజన దీర్ఘములగు యాత్రల గావించుచుండును.

11. ప్రదర్శనార్హవిషయములు- ప్రదర్శనానర్హవిషయములను- హైందవ లాక్షణికులతి విపులముగ దెలిపియుండిరి. శ్లో. దూరాధ్వానం వధం, యుద్ధం, రాజ్యదేశాదివిప్లవం, సంరోధనం, భోజనం, స్నానం- సురతం, చానులేపనం, అంబరగ్రహణాదీని- ప్రత్యక్షాణి న నిర్దిశేత్- నాధికారివధ క్వాపి- త్యాజ్యమావశ్యకం నచ- అధికారి వధక్వా [illegible]

స్వభుక– ప్రత్యాఖ్యానవ్యతేయాది॥ కాని ప్రస్తుతా వస్థావిశేషములు కొన్ని నాటకములయందు ఉల్లంఘింపఁబడి యున్నవి. దీనికి ఉదాహరణముగా, వేణీసంహార నాటకమునను, ప్రచండపాండవమునను, నాయక యగు ద్రౌపది కొప్పుంబట్టి యీడ్చుట ప్రదర్శింపఁ బడినది. సిద్ధపాల భంజికయందు విధ్య– వివాహము నాటక ప్రదర్శింపఁబడినవి.

12. సాంస్కృతికవి విరచిత నాటకరాజముల యందు దేనికిగాని దేనియందుగాని భంగము నాటకములంతమాత్రమును తీసిపోయి యుండలేదు.

13. మహాసన్నివేశములు హిందూదేశమునకు రాకపూర్వము రచియింపఁబడిన నాటకములయందు స్త్రీపురుష సమ్మేళన మంత స్వచ్ఛముగ నుండినను నేఁడు. నాటి మహారాజుల నాటకమందలి దృశ్యములలో స్త్రీపురుష సమ్మేళనమునందు స్వచ్ఛముగ నుండక లే యున్నవి.

14. వివాహమునకు ప్రాధాన్యమునిచ్చి యుండె వలయును నాయకుడు స్త్రీలను ప్రేమించవలయును, నా యకుఁడు భోజనశాలయందు నుండును. కీర్తనలు ఘనమైనవిగా సాంప్రదాయములు కొన్ని నాటకములు లో నున్నవి విదూషక పరిహాసములు నాటకము ద్వారా వ్యాప్తము నుండకపోవని నా నమ్మకము.

15. శ్రీ సాంప్రదాయముగ శ్రీ శ్రీ ప్రతిదినము చేసినారు.

(సశేషము)

శతావధాన పద్యములు

[సంపిని పెనుమచ్చ సత్యనారాయణరాజుగారు]

ఉ. ప్రాయము లింకెరు నిర్వదేను సరిగా రాలేదు నే చెప్పుమా
కేవల లేదు శతావధానము నొనర్ చేయంగ వీక్షింపలే
దీయభ్యాసము బాపురే గ మదిలో నెంతే మురిపించుచుంట
నీయందెం గని చేయుమంటి నాకు! రా నీకయ్య స్తోత్రముల్.

కప్పుకొంతి (బకారప్రాసము)

చం. కబురులు మాటిమాటికిని గంధక గోళముతో పడ జెప్ప నా
కబురుల ప్రొద్దు బాలుని పి కారి భుజాలపై చెప్పుచుండగా
నా గళ బేబె బెకారూపము తెప్పుచు కూసిను కప్పు కొంతితో
మంచుమీఁ బోల్పనుండుటది వింతయు సుంతయుఁ గాదు గాదు నా

వీరా తలపాగ

ఉ. రాజులు వింద మోదమున రాజిలసిల్లుగఁ జుట్టుమందురా
రాజని రేము జుట్టితని రాజన సేయఁగఁ దేటి కింతగా?
రాజమహాన్ కష్టపడ! రా రాజిలమంటుకు వాసికిగా
నీ జనులెల్ల మెచ్చుకొన రే? తలపాగను గాంచినంత నే.

కూడా పోయి పికూరీయూరిగ్గ్రా అనివి రాజులుంగా ఉన్నో సరిగా హస్తగతము కాకపోయినా వచ్చేనారు. యీ సమాచారం శీతారామరాజుగారికి తెలిసి జగన్నాథరాజు పేరను మామయ్యగారి పట్టణం గనుక నీవు పాలిస్తాం చేయక్కర్లేదు నీవు అమాయకంగా సంస్తాన చేసుకున్నావు! యిది యుక్తం అన్న బుద్ధిము. నీవు చేసుకోవాలి నీకు కాలం సమీపించుగా వచ్చినట్లు తోస్తుంది గనుక యింకాటను మా సంస్థానం తీసివేస్తాను అని తెలుపుయిచ్చి అట్లు వ్రాయించి వారు యీవు తరం జగన్నాథరాజు నామమునకు యీ పత్రంమీదను (——) వాయ్యామని అట్లా శీతారామరాజుగారు వ్రాయించినది నీకు యేమా ఇది వినాశకాలంగా యున్నది. లేకపోతే అయితే యీలాగంటి నూతనములు వ్రాయవు. అదిగాక యున్నదైనా నీవు యీలాగంటి యీ పత్రములు వ్రాసినావా? కాబట్టి యీ శీఘ్రచేతి అయినంత కార్యం నీవు విచారించుకోవడం కర్తవ్యం. మేమున్నూ మాచేతనయినంత పని విచారించుకుంటామని శీతారామరాజుగారి పేరను తిరుగా పత్రములు వ్రాయించి పంపించేసరికి శీతారామరాజుగారికి చాలా ఆగ్రహం వచ్చెను. అక్కడనుంచి యెక్కడెక్కడ శీతారామరాజుగారు తానాలుగుంచినారో అతనాలు యీవన్నీ తీసిపారవేపెట్టుతూగా విజయరామరాజుగారికి జగన్నాథరాజు పోషపర్చి తమతో కొత్తగా కార్యాలు యెక్కించి ఇద్దరూ ఏకస్థులై వుండగా యీ జగన్నాథరాజు యెంత చెప్పితే అంత జరుగుతూ వుండేది. విజయరామరాజుగారు జగన్నాథరాజు యెడల బహు స్నేహితులు. అయి తమకు భూమందులున్నూ జగన్నాథరాజు నాకటుగా విచారించక తమతో సమంగానే విచారించినారు. యీ జగన్నాథరాజు విజయరామరాజుగారి అల్లుడుగనుక సర్వాధికారులు వారేగనక తమయింటికి అల్లుడు సర్వాధికారం లేదని యెంతపని విచారించినారు. ఇదిగాక చలపాతిమనిషి అయినందున్ను ఆరాజాపనులుకు యింతపట్టు దలచేస్తూ వచ్చినాడు. ఇట్లా వుండగా యీవర్తమానం శీతారామరాజుగారికి తెలిసి తమతాలూకు రాజులవారిని పిలిచి మీకు చాలా బహుమానం చేస్తూ వున్నాము. మా తండ్రిగార్ని పట్టితీసుకురమ్మని ఆజ్ఞాపించేసరికి అనేకమంది రాజులవారు అన్నమాటలు మీరు భూమందులు పూర్తి. భూమందులు తమరు శెలవిచ్చినప్పుడు వెళ్లవలసిన కర్తవ్యమే యున్నది. యీ మాటలంటే మా రాజ్యాలు గనుక పోతే పోయినాయి. యీనాటికి ప్రజలు అనుకోవడం మహారాజు స్వామిద్రోహం చేసి తండ్రిని చంపినాడని వాడుకుంటారు. ఇట్లా మేము జరిగిస్తూ మాకీలకు యింతవరకు పుట్టిన పరలోకానికిన్ని రాజు స్వామి ద్రోహం కీడుచేసినాడా అని పరలోకానికి పోతాము. కాబట్టి యిటువంటి పోసుకోతోంది. గనుక యీపని మావల్ల కాదు. మరియొక్కడనయినా శత్రువులమీద యుద్ధానకు అంపిస్తే మా బాహుబలంవల్ల చంపేము చచ్చేము గాని యీ పని మాచేత గాదని సాపుగా తెలియచెప్పేసరికి శీతారామరాజుగారు యిఫరాంబేగు, అనే సర్దారును పిలిపించి కళింగ సర్కారు నీచేత యేలిస్తూ యున్నాము. మా తండ్రిగార్ని పట్టితీసుకురమ్మని శెలవియిస్తే తిరుగా అసర్దారుడు మనవిచేసుకొన్నది యేమిటంటే; యీసమయంలో యీమాటలు శెలవియిచ్చినారు. మీరు యిద్దరూ కలుసుకొన్న తర్వాతను మీరు యిష్టంగానే వుంటారు. అప్పుడు మమ్మును సకలవంచకత్వాలు చేస్తారు అని మందలించేసరికి, శీతారామరాజుగారు శెలవుయిచ్చినది. అతనికిమాకు యిభవిహితం పుట్టనేరదు. అని బాహాటంగా శెలవుయిచ్చినారు. అందుకు తిరుగా యిఫరాంబేగు. మనవిచేసుకున్నది. ఆయన బహుకోపం కలిగినప్పుడంటే వారు, మా కొంపలను ధ్వంసి చేసినంతలో మేము రాజుని మాస్తూ వుండడానికి యుక్తంకాదు. తిరుగా కూడి వారిద్దరికి శెలవుయిచ్చి వచ్చినాక రాజు పట్టుబడితే పట్టితెచ్చేవారం లేనిపక్షాన్ని రాజును ధ్వంసిచేసేవారం అతనంతవరం మీరున్నారు తమ్ముడు లేకపోయెగదా అని మామీద కోపంచేసి తమ్ముడను

పెట్టినట్టు అయితే మాకు నిమిత్యంలేదు. యింత మాత్రం, మావాదనలకు మాకు తెలుపవచ్చు. వచ్చే తీసుకువస్తాము. లేకపోతే శత్రుత్వం చేసి వస్తాము అనేవన్నీ ఇచ్చిమాటలున్నూ వచ్చి విజయరామరాజు గారితోనున్నా సమ్మతించి సర్దారున్నూ తెలపవచ్చు గనుక తనతో సిబ్బందితో కూడా ... జేరవచ్చి నరసింగరావులో విజయరామరాజుగారు జగన్నాథరాజుగారు వుండగా, తాము నవ్వుకొని ముందరా వచ్చేటట్టుగా పోయినాడు. విజయరామరాజుగారు యీకృత్యము తెలియక అనుకున్నది యఫరాంబేగు మనసొఖ్యుడుగదా అని నమ్ముకున్నారు. మరివాళ్లు ఖుషీయాలున్నూ జగన్నాథరాజు బంధువులున్నూ భోజనానికి పోయివున్నారు. ఆసమయంలో వచ్చి రాజాగారు పదిమంది రాజులమాత్రంతో వుండి సదరు మాటలాడుతూవుండగా వారువున్న యింటిచుట్టూ చుట్టుకున్నవున్నూ రాజా సమీపమందు వున్న రాచకొలువాళ్లు మాట యేమీ గలిబిలి పుట్టినది. తెలవుఅయితే పోదాము అని మనవిచేసేవరకున్నూ రాజా ఆర్ద్రహృదయము కనుక మనసొఖ్యుల్లు జీతాలుముట్టక దగాచేస్తున్నట్టున్నది. వాళ్లు జీతాలుముట్టక దుఃఖపడుతూవుంటే యీసమయంలో వారిని వంచకత్వం చేయ్యడం ధర్మం కాదని యీమాటలు విజయరామరాజుగారు అంటూవుండగానేన్నూ యింతలో, యఫరాంబేగు. దేవిడీలోపలకు వచ్చి శిపాయీలను గోడలయెక్కించి అందరికిన్నీ ఉంచెంది తరువాత తానుపోయి రాజాగారి చేయిపట్టుకొనే టప్పటికి, యేమిరా యింత సాహసము చేసినావులు ... అని శెలవిచ్చినారు. ఆమాటలున్నూ యఫరాంబేగు మనవిచేస్తున్నది. జగన్నాథరాజు మాటలు ఉచ్చా మాటలు ఆయెను. మీరు యెరిగివున్నారు. అయివుండిన్ని మీఅవివేకం యుక్తం కాదు. గనుక యింకా మీకు బొబ్బిలిగన్నూ నాలుగుసంవత్సరములు మీఅన్నగారికద్ద ... కాదను. మీఅన్నగారి దగ్గరకు తీసుకుపోతామని మనవి చేసుకున్నారు. ఆమాటలున్నూ విజయరామరాజు మాఅన్నగారిదగ్గరకు తీసుకపోతారు. గాని మరియొక్క స్థలాన్ని కాదుగదా? మంచిదివస్తామని పోకిచ్చేనారు అయినారు గనుక యఫరాంబేగు మహారాజులంగారికి ... చుట్టూ తన ఖానాలు ఖర్చాయించి వారితోటి ఖాసా శిపాయీలు వుండగా దూరంగా సాగనంపి తీసుకువచ్చేసమయంలో, ... నేను రాజాగారికి మంచిచెప్పి ... నమ్మి మాత్రం ... వుండమని అనేక శపథాలు చేసితే, యఫరాంబేగు మాటలు ఖాతరు ... పంచినాము రాజాగారికి ... రాజుపుడు. ... మని ఆశవన్నీ అమాటలు రాజాగారు వింటూవుండి, తమతాలూకు మనుష్యులతోటి అన్నమాటలు యేమిటంటే, మీరుమాత్రం మాకు ... అయిన సఖ్యులైనా యఫరాంబేగు కాకపోయిన వాడున్నా కాదు అనేకన్నూ యీఘాడియలు యీరోజంటి విపత్తుడియలుగా మాకు సంప్రాప్తమయినవి యీసమయంలో మాకు మంచితగ్గు దానున్నూ లేకున్నా నేను మీరు మారంగానే వుందుమని యీలాగంటివాటలు శెలవయిచ్చినారు గనుక యఫరాంబేగు విని మానసుకునిండా ... ఆసంగినీళ్ళు బ్రాహ్మణిమాత్రం కూడా మంచినీళ్ళు తీసుకొమ్మని అన్నారు. యీతీరున మహారాజులుగారిని ఖయిదుతోటి తీసుకపోయి రాజమహేంద్రవరములో సీతారామరాజుగారికి వప్పగించినాడు యీతీరున విజయరామరాజుగారు ఖయిదులో వుండగా జరిగిన సంగతులు.

జగన్నాథరాజుగారు యింత నాలుగురాంగం చేసి రాజుఖయిదులో వచ్చినవుడెను తనకు ... అయ్యి సీతారామరాజుగారి సమీపాన్ని వచ్చి తన చమత్కారంవల్లను మంత్రాంగ ప్రౌఢివల్లను సఖ్యత సంపాదించి సకల రాచకార్యాలు చేస్తున్నా దివానుగిరి చేస్తూవుండి తమకు ... రాజుగారికి దుర్బోధనలు చేసినవారు యెవ్వరని విచారణచేస్తూ. ఆంధ్రసర్వస్వ నెల్లూరు రాఘవరాజుగారు

యిద్దరూ యేకస్థులము యిరువురు చేయించి వారిని తెలిపినన్నూ ... యిద్దర్ని ...

రామరాజుగారి చేతనే వంచకత్వం చేయించవలెనని మనస్సున దృఢనిశ్చయం చేసుకొని సమయానుకూలంగా చేస్తూ వొకానొక నాటి సమయమందు సీతారామరాజుగారు తనతో అత్యంత ముఖ్యంగావున్న సమయమందు రాజకార్యప్రస్తావనలు చేసేటప్పుడు [illegible] యేమేమి అపాయములు వున్నట్టు కల్పన చేసినాడో చేసి రాజును అత్యంతవిహితంగా వుంచబడినవాన్ని వారు రాఘవరాజును తాంత్రి వరసయ్య గార్ని శిరచ్ఛేదం చేయించేటట్టుగా నిశ్చయం చేసినాను. యితను యేమి మంత్రాంగం చేసినాడో యితనిశక్తి యెటువంటిదో తెలియదు యీ మంత్రాంగం చేసినందుకు యీశ్వరుడు భగవంతుడవలెను ప్రపంచంలో యిట్లా చెప్పి మంత్రాంగం చేసినవారు లేరు.

తదనంతరం సీతారామరాజుగారు జగన్నాథరాజుమాటలకు సమ్మతించి, యీప్రకారం చేసును పిలిపించి యీలోపల వచ్చినారు రాఘవరాజును, తాంత్రి వరసయ్యను, యిద్దరిని శిరచ్ఛేదంచేసి వారితలలు తీసుకురమ్మని గాని అనుకూలం కాదని శెలవుయిచ్చిరి. కనుక వారు శెలవులు తీసుకొని యీప్రకారంగా వస్తూ వుండగా దారిలో యితన్ని జగన్నాథరాజు చూచి రాజుగారు యేమిశెలవుయిచ్చినారు. అని అడిగిరి కనుక యిట్లా యిద్దరిని తలలుకొట్టమని సీతారామరాజుగారాజ్ఞాపించినారు. యిది నిముషానికి తలలుకొట్టి తీసుకువస్తామని అన్నారు. అందుకు జగన్నాథరాజుగారి హుకుం అయినవెనుక గాని యింత సేపు వుంచరాదు. అత్యవసరంగా ఆరెండుతలలు కొనిరమ్మని శెలవు యిచ్చేనందుకు మంచిదని యీప్రకారం చేసి శెలవుపుచ్చుకొని యివతలవచ్చి మనిషిని [illegible] ఫిరంగీబారును కూడా తీసుకొని రాఘవరాజుగారి బసకు పోయినారు యీ రాఘవరాజుగారికి యీప్రకారం చేసుకున్న చాలా స్నేహమనుసంగతి యెవరికీ తెలియదు. యీ తీరుగా రాఘవరాజుగారితోటి యీ మాటలు రహస్యంగా చెప్పి మిమ్ము యిద్దరిని తలలు కొట్టమని శెలవు అయినది మీరు చూడవస్తే మాకు అత్యంతమైన విరోధులు అయినందున్న తలలుకొట్టి చూమన్నా మనస్సుగాదు సరే హుకుం మాట వస్తే యీపని చేయకపోతే సేగాని అనుకూలం కాదు. అని యీ తీరున మాటలు అనేమన్న యీప్రకారం చేసును [illegible] చేసి యింతటి స్నేహితుడు వున్నాడా యింతమాత్రం చెప్పినారు. యిందుకు యేమి కలహం వచ్చునో చెప్పవలెనని యీమాటలు సీతారామరాజుగారు చెప్పియున్నారా [illegible] కాబట్టి [illegible] జగన్నాథరాజుగారు యేమయినా చెప్పినారా లేక రాజుగారే [illegible] నారా? అని అడిగినందుకు [illegible] రాఘవరాజుతో చెప్పినది. జగన్నాథరాజుమాటలకు మేము రావలసినందేమి. సీతారామరాజుగారు మాకు హుకుములు యిచ్చినారు. కనుక చాలా [illegible] అన్నందున్న అందుకు మేము పగారి [illegible] అని అడిగితే వారు యెంతమాత్రం వారిపోతారు కనుక తప్పించుకు [illegible] అనుమానం [illegible] పారిపోయినా మాతలలకు శిపాయీలు వచ్చేవరకు గాని వదలరు. యెంత మేలపోయినా, [illegible] దొంగవచ్చి మిమ్ముని పట్టుకు వస్తారు గాని ప్రాణాలతో పోనివ్వరని యీప్రకారం చేసు నాపురా తెలియచెప్పినారు కనుక అందుకు తాంత్రి వరసయ్యగారున్ను రాఘవరాజుగారున్ను అన్నమాటలు. మేము నాటపోతామన్నా అనాన్ని లంకా[illegible] మమ్మును తెలియకుండా తలకొట్టి వేసినా [illegible]. అట్లా యన్నా చేసినావు కావు యీపట్ల నీవు యెట్లా చెప్పితే అలాగున వింటూ వున్నాము. ముందరగతి చెప్పుమన్నారు కనుక అం దుకు యీప్రకారం చేసు అన్నమాటలు విరుగ[illegible] పారి పోతిరా చచ్చిపోతారు. సీతారామరాజుగారి హు జూరుకుపోయి మేము ఏమి చేసినాము. మ మ్మును తలలు కొట్టించవలెనన్నే వశ్యం [illegible] కొట్టించవల సిన పని యేమున్నది తమ చేతానాను కొట్టివేస్తే మే ము కృతార్థులమవుతాము అని [illegible] చేసుకుంటే ఆయనకు దయ పుట్టుతుంది. [illegible]గాక మీకు దగ్గరబంధువుడు మా అప్పగారికి అల్లుడు. యింత వున్నది కనుక మీ ముఖం చూచినవారితల్లో [illegible]

తగులుతుంది. యీపల్లెమీద నడవండి అని చెప్పినాడు. కనుక అందున్న రాఘవరాజు అన్నమాటలు. మమ్మును రాజుగారి హుజూరుదాకా తోడిస్తారా? యీమధ్యనే మమ్ములను శిరచ్ఛేదంచేస్తారు. అని అంటే అందున్న యిభరాంబేగు అన్నమాటలు. యీ ఫర్మానా యీవస్తుతు నేను వద్దాయను. నాకస్తే లేనివి పాగావున్న సిఫాయీలు దేఖులురాజాగార్కి పట్లరు. రాజుగారు హుజూర్కు పోయ్యే యీమధ్య మీా ... లను మరేమి భయం రానేదని ... చేసి పంపించేరన్ను అక్కడనుంచి బయలుదేరి వచ్చి ఆ సమయంలో శీతారామరాజుగారు భోజనంచేసి సనానుచేస్తూ వున్నారు. వీరు వచ్చేటప్పుడు యిభరాంబేగు నాకీదుచేసినందున నాయిచ్చే సిఫాయీలు అటకాపుచేయక లోపలికి పోనిచ్చిరి. కనుక రాజుగారు సముఖాన పోయి నిలువబడి. మేము యేమి నేరం చేసినామయ్యా? యిభరాంబేగుచేతను తలలుకొట్టించవలెనని అంత నేరంచేసిన మాటలువుంటే మీారు ఖాసాను శిక్షచేయించితే మాకు యిద్దరికి యిహపరాదుల్లు సార్థకం. మీారుయొక్క చేతిమీాదుగా మరణంకలగడం మహాదొడ్డది. యిక్కడనె కాచేయించుమని మనవిచేస్తున్నారు. ఆమాటల్కు శీతారామరాజుగారు వీర్కి భయపడి అన్నమాటలు. యెక్కడనయినా కలదా? యిటువంటి ప్రయోజనం అవునా రమ్మనుమని తమరు కత్తులుకూడా ... యెక్కడనయినా యింతి యన్యాయం కద్దా. మీారు మాకు అత్యంతమయిన హితులు. మాఅత్తగారితో కూడా పుట్టినవారు. మిమ్మును నేను తల కొట్టించుమని అందునా? ఏమి వేళ దుర్మంత్రాలోచనచేసి జగన్నాథరాజు చెప్పినాడు కాబోలును. ఆ గాడిదకొడుకుని చావుమేకీచేసి సకల నిర్బంధాలు పెట్టిన్నిగాని యిక వున్నవారికిన్ని బుద్ధిరాదు. అని వీరినిండా వోదార్చుతూవుండే సమయంలో యిభరాంబేగు వచ్చినాయ రాఘవరాజు తొందరపడ సయ్యాగారిబసకు పోయినట్టున్నా వీరుఅగపడక పోయినట్టున్నా తిరిగీవీరిని వెతుకుతూవచ్చినట్టుగా వచ్చినాడు వచ్చేవర్కు. వీరు హుజూరున వుంటేగా రఘురాజున్ను కత్తునకు తీసి నరకపోయెను. కనుక శీతారామరాజుగారు పద్ధ కద్దని అటకాయించి యిభరాంబేగును నిర్బంధంచేసినది యేమంటే, నూవాండ్లను యింతమాత్రం బ్రతికించినావు. జగన్నాథరాజుమాటలు విని వీరిని తలలుకొట్టించిన మాట వుంటే మాఅత్తగారికి నేమ్మునేను లేక పోవును, మాకు నీవు పగవాడవయినావు. అట్లా కారుండా చేసినావు. యీశేరదినం మాకునీమీాద ఆగ్రహం ... సంతోషం అయినది. అని యీ ... నిర్బంధంచేసినన్ను యిభరాంబేగు యీ ... నిబద్ధిఅన్నాడు అని యీనిర్బంధం యేమైనా ... కర్మానుగాని మంచిమాటలు కాదు. ... అనేటప్పుడు యీప్రకారం మాకు నీమూలముగా అయినది. యీప్రకారం యెన్నటికి మర్చిపోము. అన్నట్లేమ యిభరాంబే ... గ్రహించినారు కాదు. యీ ... యిట్లా వుండగా శీతారామరాజుగారు, జగన్నాథరాజునుపిలిపించి చావుమేకీ చేయించుమని శెలవు యిప్పించినారు కనుక అందున్న జగన్నాథరాజుగారు వారిని శిరచ్ఛేదం చెయ్యమని హుజూరు శెలవుఅయింది గాని మాశెలవుప్రకారం అయిందికాదు. యిట్లా మమ్మును అన్యాయంచేసి అవమానం చేయించడం మంచిదికాదు. అని అనేక విధాల మనవిచేసుకుంటే ఆమాటల్కు శీతారామరాజుగారు యింకా అబద్ధాలు ఆడుతూవస్తాడు వేగిరం చావుమేకీ చెయ్యమని ఆజ్ఞాపించేసర్కు వీరి ఆజ్ఞప్రకారం మరి నిముషాన్కు చావుమేకీ చేసినారు. యిట్లా అయిదారుదినములు వుండి శ్రమపడుతూ బుర్రా బుచ్చన్నగారిదగ్గిరకు సమాచారం పంపించుకొన్నారు. అందుకు బుర్రా బుచ్చన్నగారు తిరుగా ఖబురు అంపినది.

నీవు రాజకొమారుడవు. బుద్ధిమంతుడవు. రాజుగారి యెరుకలేనిదే మావద్దకు ఖబురుపంపించవచ్చునా? నీవు మానవస్తే ఖయిదులోవున్నావు. ఈసమాచారము మావద్దకి పంపించడాన్కు పనిలేదు. అని వర్తమానం అంపించినారు. ఇట్లావుండగా యింతలో శీతారామరాజుగారున్ను బుర్రా బుచ్చన్నగారిని పిలిపించి చూచినారా జగన్నాథరాజుచేసి

శ ౧౩౯౨

వడ్డాది శింగరాజు

విశాఖపట్నంజిల్లా యిలాకా చోడవరం తాలూకాలోచేర్చి మం॥ అజనగిరి అగ్రహారంలో వెంచేసియున్న శ్రీవరాహనారాయణ వైభోగరాయుల కోవెలలో ముఖమంటపంలో వుత్తరం రెండో స్తంభంమీది శాసనం-

శుభమస్తు—స్వస్తిశ్రీ శకవర్షంబులు ౧౩౯౨ అగు నేటి ఖరసంవత్సర మకరసంక్రాంతి పుణ్యకాలమందున స్వస్తిశ్రీ మన్మహామండలేశ్వరులైన వొడ్డాది ప్రతాప రంగదేవరాజులకు కుమారుం డయిన శ్రీవీర ప్రతాప శింగరాజులకు పుత్రపౌత్రాభివృద్ధిగానున్ను రాజ్యాభివృద్ధిగానున్ను ఆయుష్యాభివృద్ధిగానున్ను మామత్స్యవంశపురాజులకు సుకృతము గానున్ను అజనగిరి గ్రామము అజనగిరి వరాహనారాయణ వైభోగరాయులకు అష్టభోగసిద్ధిగా ధారాపూర్వకముగాను యిస్తిమి. ఈ ధర్మానకు మేమున్ను నా మత్స్యవంశపురాజులున్ను మతివర ప్రధానులున్ను తప్పిరా గంగకడకు గోవులనున్ను బ్రాహ్మణులనున్ను చంపినదోషమున పొందుదురు. అప్పుడు అంగీకరించు అన్యపతితో విషంపెట్టిన దోషమున పోవుదురు.

వైభోగరాయులకు సన్నిధి పిఠాభోగము చాలుకప్పు ధరించినధర్మశాసనము

అజనగిరి గ్రామం వైభోగరాయునికి గల కుంద భోగం మొదలయ్యె భోగాలు పొంది అందుల అగ్రహారంగా నిస్తిమి గన్కా ఈ గ్రామాన నేని ప్రజలు పొచ్చివున్నా యిందుకు విఘ్నము కాజాల కూడదు.

శకం లేదు

విశాఖపట్నంజిల్లా యిలాకా పెదగాడి తాలూకాలోచేర్చి కోడుకొండమీద వీరభద్రస్వామి ఆలయంముందర పాతివున్న శిలాస్తంభంమీది శాసనము-

సూర్యుడు—చంద్రుడు

శ్రీశకవర్షంబులు ౧౩౬౨ అగు నేటి ఖర సంవత్సర మార్గశిరబహుళ సప్తమి శుక్రవారం కోడూరుకొండ శ్రీ వీరభద్రేశ్వరునకు శ్రీకపిలేశ్వరగజపతి ఆజ్ఞను గోవింద వీరచంద మహాపాత్ర ముకుందులు శ్రీ వీరేశ్వరునకు అష్టభోగసిద్ధిగా యిచ్చిన సీమ పొలము కుతులు ౨. ఇందుకు సాక్షులు అష్ట లోకపాలు సూర్యచంద్రులు.

యతోధర్మ స్తతోజయం-

శకం—లేదు

ముకుందభూపతి

విశాఖపట్టణముజిల్లా యిలాకా చోడవరం తాలూకాలో చేర్చి మం॥ అజనగిరి సర్వాగ్రహారంలో వున్న వరాహ నారాయణ వైభోగరాయుల కోవెలలో ముఖమంటపములో దక్షిణం రెండో స్తంభం పశ్చిమటి తలకమీది శాసనము

శ్రీసాతోదా దేవాదా మహాపాత్రి శ్రీముకుంద భూపతిమహారాజు మహాపాత్రులుం గారు

శకం—లేదు

ముచ్చయ పదాలు లంగిన

విశాఖపట్నంజిల్లా యిలాకా చోడవరం తాలూకాలోచేర్చి మం॥ అజనగిరి అగ్రహారంలో వేంచేసియున్న వరాహనారాయణవైభోగరాయుల కోవెలలో ముఖమంటపంలో దక్షిణం రెండో స్తంభం మీది శాసనము-

శ్రీమతు శారమకేతిసంవత్సర కార్తీకశుద్ధ పున్నమి గురువారమున ముచ్చాయపదాలు లంగన

...నుతద్రి ముప్పయిపదాలును పుణ్యముగాను తుర నాలు గ్రామాన శ్రీరాధికైకై భోగరాయునికి వున్నన ...పేను భోగానకు యిచ్చినది. లింగన పదాలు ...ముప్పయి చందనపదాలును పుణ్యంగాను యిచ్చినది. ఇందుకు సాక్షులు-

అష్టభోగ ధర్మపాల చంద్రసూర్యులు.
స్వదత్తాం పరదత్తాం వా యో
హరేతి వసుంధరాం।
షష్టిర్వర్ష సహస్రాణి
విష్టాయాం జాయతే క్రిమిః॥

శ 1229

విశ్వేశ్వరభూపతి

విశాఖపట్నంజిల్లా యిలాకా విజయనగరం సమస్థానం బాబతు శల్లిముక్కు రాజాలో చేరిన పంచధారల శివారు దారపాలెం గ్రామానకు ఉత్తరంగావున్న శ్రీధర్మలింగేశ్వరస్వామివారి ఆలయములోవున్న శిలాశాసనము-

కల్యాణమండపంలోవున్న స్తంభం మీద

శ్రీవిశ్వేశ్వరాయనమః॥ శ్రీ సంవృద్ధింబిగ ముఖశరాంద్రశేఖరసాం నృపవాన్యా। చాళుక్యానాం కులమణి నరవిరిశ్వనాథస్య రాష్ట్ర॥ మాత్రానవశ్చ జనక శిరస శృంగదశిండే నముణం యస్మిన్ ... వివసవివసంపూర్ణ ... వాచాప్తి సకోయహో దుదభవ ... పృథివీశం ... తస్యౌరసక స్తస్యాగ్ర నూనో ... తత్పుత్రస్య పురూరవానుదరవా। ... వన్నాహితి। తద్వంశేషు గతేషు పాండురజనీ ... పాల ...॥౩॥ తస్యాభీమస్య స్తనయ స్తదా ... పరికుదాసీదత స్య నందనః లోకేషు రాజ జనమే జయు స్తతః। కృతే కళానైంద్యన వంశ జై ...॥ తదన్వయే జాయత విష్ణువర్ధన స్వం వర్ధనో రాజకులస్య సంతతేః। చళుక్య శైలాత్ పశాళి నందినైక దుర్గా ... వైష్ణవీ క్రమ స్తైః॥౫॥ ఆకేసందు కుల్యాగ్రణి ... పతి ... భీమేశ్వరే। ... వృత్తిం ... తేనైకాలికాత వైధనాస్య ... చాళుక్య భీమేశ ఇత్యాఖ్యయా పదపూర్వకాని ... రామ భీమేశ్వరః॥౬॥ తద్వంశే విమలా దిత్య ... క్రమతః ... రాజరాజేంద్ర భూపతిర్ భూర్యాది। ... రాజమహేంద్ర నామకః తదాఖ్యయా రాజమహేంద్ర సంజకం ... గౌతమీతటే॥ తస్యపుత్రః కులోత్తుంగ చోడశ్చ ... తేజసా చందనాదిల ... చండపాండ్యేచ కేసరీ॥ ... వేంగీ దేశస్య ... విజయాదిత్యాభిధాన ప్రభుర్ భవతే॥౧౦॥ చందాంబికా ... మల్లపదేవ భూపః। యస్సర్వలోకాశ్రయతాం ప్రపేదే ... ॥౧౧॥ లక్ష్మి మల్లప నృపరాజ మహేంద్ర భూప ... శేంద్ర ...॥౧౨॥ తస్మాద్గంగా ... మల్లపదేవకః। ... ॥౧౩॥ చోడాంబికా మల్లపదేవ యోస్సుతా ... రాజ శేఖరః॥ ... పరిత్యక్త ... మల్లాఖ్యాయ ...॥౧౪॥ మల్లాంబికాయా ... కొప్పక్షితీశః ... విద్యాకృత్ ... ధరణీపతినా ...॥౧౫॥ ... గంగమాంబాయా। కొప్ప భూపాల జాయతే। సతు విశ్వంభరత్వేన రాజ నారాయణో భవత్॥౧౬॥ ... భూపో ... శాత్రధర్మ ...

నూపనానే చదాసే। శ్రీశాన్తాఙ్గ్రీ స్ప్రశివ సరసౌ శాశ్వతే శైలమధ్యే॥ ౧౭॥ ఉపేంద్ర భూపేన శివార్చనాయాం ప్రభూతదీప్త్యా ముకేత్య పాదః। సుపాత్రసుస్నేహ భరేణ తృప్తా। పంతంకదంబిద్భిజశ్చైవ పూజ్యానాం॥౧౮॥ తేనాభిషిక్తస్య శివస్య మూర్ధిన్। పంచామృతైర్దివ్యగళైశ్చ పదాసు। ఫాలాఘ భూతేష్వనుమియ్యతేసౌ। శేషో ద్విజిహ్వోపి వివాదనే ॥౧౯॥ ఇహైవ ఓతేంద్ర భూభృతః సామాప్య పదభాజనం। రాజశేఖర సర్వజ్ఞ శంకరత్వ మదోన్నతా॥౨౦॥ శక్తోపేంద్ర నృపో యజ్ఞశ్చతే నాపిను దుర్లభః। శంభోరపాప సాయుజ్యం సేవదీక్షా శతోత్సనా॥౨౧॥ ఉపేంది క్రోపేంద్ర మహోశసూన రభూ ద్విశ్వేశ్వరో విశ్వ గుణోజ్జ తిస్మృతః। తేనాన్వయా ఉజ్వలితాశదిస్యతాం। ద్యావాపృథివ్యో ప్రివత్రిప్రభానా॥౨౨॥ శంభోస్సూరాణీ విభూషణాం కులపతిః శీలం త్రివర్గాచితం। కీర్తిద్వ్యందన చలిరాక్రో దశదిశాం సేవోపి నీగోజనా। విద్యాశివిద్యా వినాగశగ్మ బిసుదం యాత్సర్వలోకాశ్రితౌ। ధీమంతః కింవస్తు వర్ణన మతిం చాళుక్య విశ్వేశ్వరః॥౨౩॥ గతి బాహుశక్తి భూమేతి। మహిగణ యశ్స్వగ్సిద్ధి పదథగ్నం సత చిత్రిభానుసాక్షిణీ ధరణీ వరాహదంష్ట్రబలం॥౨౪॥ లింగైః పంచశతై కుబేర రచితః ప్రాగ్రాజ రాజేశ్వరః। సంసిధ్యా వరశిష్టలింగ ఇతియః పూర్వాగమక్షేస్సృతః। పశ్చాత్పాండవ భక్తవత్సలతయా। ధర్మేశ యిత్యాఖ్యాతో, నాగేంద్రాచల మందిరస్య వివాస్యైశ్యంఘు స్సముద్భాంధతే ॥౨౫॥ తత్సోన్నదాంచిత పంచధారాగరే ధర్మేశ్వర స్యాజితా। ప్రత్యగ్రం పరిణేకురీశమకదం సంజాతచేతోభవః। కల్యాణోత్సవమంటపం సవిభవం ద్రాకల్పమావృత్తిమాం। నాథకల్యాణ మహోత్సవ కుల శ్రీవిశ్వభూమీశ్వరః॥౨౬॥ పశ్చాద్దేవ క్లుప్త మంగళ చతుశ్శాలే పరిభ్రాజితే। కళ్యాణోత్సవ మంటపే విరచితే విశ్వేశ్వరోర్వీభుజా। దివ్యాసౌతని రాజరాజవినుతే వృద్ధ్రశవోవిద్రుతే। పార్వత్యా సహపంచధార నగరీ ధర్మేశ్వరో రాజతే ॥౨౭॥ శాకాబ్దే నవబాహురామశశిసంఖ్యాతే శుభే భాసితే, సప్తమ్యామినవారభాజిమహిత స్సంస్థాపితో మంటపః। కల్యాణోత్సవ సిద్ధయే వసుధవ శ్రీపంచధారాపురీ। ధర్మేశస్య చ సుక్య సశ్వధరణీశ శాల పవిత్రాస్పదం ॥౨౮॥ కింగదదుత్తగదిన్నముదాచితిపాలం విశాముత్తాలం। ప్రాకల్పమదాకల్పం విశ్వన్యపాలాయ గుంపగోపాలః ॥౨౯॥ విష్ణుప్రతిష్ఠా మకరోత్స్వనాథాం విశ్వేశభూపో ధరణీంద్రపాలః। స్వాపావితో పిప్రవరాగ్రహారే। మల్లావఝ్ఝల ప్రస్థమము ద్విహారీః వాదవార హిరణ్యాగర్భేః భోన్యైన్నుమః।

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శేయము.

దేవాచార్యుల శిఖరం

శ 1359

పంచాదులు

విశాఖపట్నంజిల్లా యిలాకా విజయనగరం సంస్థానం బాబతు శృంగవరపుకోట తాలూకాలో చేరిన పంచధార్ల శివారు దొంగపాలెం గ్రామానకు ఉత్తరంగా వున్న శ్రీ ధర్మలింగేశ్వర స్వామివారి ఆలయములో వున్న శిలాశాసనము

కళ్యాణమంటప స్తంభముమీద-

శకవర్షంబులు ౧౩౫౯ అగు నేటి పింగళ సంవత్సర చైత్ర శు ౧౫ గురువారం పంచధారల పంచాదులున్ను నాయకులున్ను గొల్లపాలెపు బుడ్డసానికి యిచ్చిన క్రయ క్షేత్రం మాపెద్దమనుకాలవల నీలకంఠముల నీ సులతాను టంకముల విరాహ ౧౦ పుచ్చుకొని మాపూర్ణ దక్షిణాన పుట్టుగుల మొట్ట.........పట్టు మాపూర్వ సీమలు కలుతును క్షేత్రము ఆచంద్రార్క స్థాయిగాను సుఖాన అనుభవింప నిస్తిమి యిందుకు పూర్వాది దాన క్రయ బాధలు పరిహరించు వారము.

యిందుకు సాక్షులు-

పోస్యుల దేవేశ్వరభట్లు కరణి కృష్ణ

శ 1344

నృసింహదేవు చక్రవర్తి

విశాఖపట్నంజిల్లా యిలాకా విజయనగరం సమస్థానం బాబతు కెల్లిముక్కా (తా) నాలో చేరిన పంచధారల శివారు దొల్లపాలెం గ్రామానకు ఉత్తరంగా వుంచేశియున్న శ్రీధర్మలింగేశ్వర స్వామివారి ఆలయములో వున్న శిలాశాసనము

కళ్యాణమంటప స్తంభంమీద

శ్రీశకవర్షంబులు ౧౩౪౪ అగునేటి శుభకృతుసంవత్సర కార్తీక కృష్ణ ౧౦ దినాన భానువారం నాడు శ్రీవిష్ణువర్ధనమహారాజులయిన శ్రీనృసింహ్వదేవు చక్రవర్తులు తమకుంబులకు ఆయురారోగ్యైశ్వర్య పుత్రపౌత్రాభివృద్ధిగానున్ను చింతితమనోరథప్రాప్తిగానున్ను పంచధారలిధర్మేశ్వర దేవరకు అఖండదీపానకుంబెట్టిన గొర్రెలు ౧౦౦ మానదీపానకు పురబోయండు బత్తునిపాలె బోయిని కొడుకు అయి తన బోయినికి కలువలపల్లి పొలాన రాచచేను తూర్పున జీతపుల బట్టిలోను చేన నగించలున్ను ఆచంద్రార్కం మన్నెపట్టుగాను పెట్టిరి॥ ఈనృసింహ్వదేవ చక్రవర్తులయీదినమందున ధర్మలింగానకు పంచపక్షోణం బంగారాన చేయించి సమర్పించిరి. ఈనరసిహ్వదేవు చక్రవర్తులయిన పిరకట్లగారు ధర్మలింగమునకు అఖండదీపమునకు గొర్రెలు ౧౦ సమర్పించిరి। మానదీపం పడిపె బోయుడు పోతన బోయని కొడుకు గండె బోయనికి తెలువూరి అలాన నగించ కుమలచేను పెట్టిరి.

శ 1359

శ్రీనృసింహ్వదేవచక్రవర్తి

విశాఖపట్నంజిల్లా యిలాకా విజయనగరం సమస్థానం బాబతు కెల్లిముక్కా తానాలో చేరిన పంచధారల శివారు దొల్లపాలెం గ్రామానకు ఉత్తరంగా వున్న శ్రీ ధర్మలింగేశ్వర స్వామివారి ఆలయం॥ కళ్యాణమంటప స్తంభము మీద వున్న శాసనము.

స్వస్తిశ్రీ శుభజానకాభ్యుదయ శకవర్షంబులు ౧౩౫౯ అగునేటి వికారిసంవత్సర చైత్రశుద్ధ ౧౦ గురువారం సర్వలోకాశ్రయ శ్రీవిష్ణువర్ధన మహారాజులయి చంద్రవంశులైన ఉపేంద్రదేవ చక్రవర్తులకు న్ని అంకమాంబకున్ను పుత్రులయిన శ్రీనరసింహ్వదేవచక్రవర్తులు పరమేశ్వర శ్రీ... ఆయు రారోగ్యైశ్వర్యాభివృద్ధిగా నున్ను పంచధారల ధర్మేశ్వర మహాలింగానకు రంగభోగానకై సమర్పణ చాయబద్ధ క్షేత్రం మాదిప్పలపాలెములోను 3 పుట్లు న్ను వేలుమూరి పొలములోను ౧పుట్టెడు క్షేత్రము అనుభవించ్చి దేవరకు గొరిచెటి సానులు నరసిహ్వదేవచక్రవర్తుల భోగస్త్రీ తిరకట్లంగారి కూతురు బుట్టెసానిన్ని నూకసానిని గొల్లనాప పోతువట్టుకు కూతురు తిల్లసానిన్ని పొలగంగసానిన్ని అంగభోగమున్నూకవడికై చెంకలపాటి ఉత్తరాన కలవలపల్లి పాట వంచను క్షేత్రము పెట్టిరి॥

శ 1325

చన్నాప్రగడ చన్నయ్య

విశాఖపట్నంజిల్లా యిలాకా విజయనగరం సమస్థానం బాబతు కెల్లిముక్కా తానాలో చేరిన పంచధారల శివారు దొల్లపాలెం గ్రామానకు ఉత్తరంగా వుంచేసియున్న శ్రీధర్మలింగేశ్వరస్వామివారి దేవాలయం తూర్పుద్వార గోపురంలో ఉత్తర స్తంభంమీది శాసనము

శ్రీచన్నాప్రగడ చన్నకవిరాజు శకేంద్రుడు ధర్మలింగానకు చెప్పిన కవిత్వం పంచరత్నాలు। ఉత్తరపుదిక్కు స్తంభశాసనం॥